Published from Kadapa
RNI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



సిరి వరంలో వర్షం కోసం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

కడప
KADAPA

| సంపుటి:01 | సంచిక:214 | బుధవారం | జులై 09, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/- |
|---|---|---|---|---|---|---|
| Vol.No.01 | Issue No.214 | Wednesday | 09 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# జలాలే మన సంపద..

-నీటి విలువ తెలిసిన వాణ్ని కాబట్టే కృష్ణమ్మకు హారతి ఇచ్చా
-జూలై మొదటివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం
-రాయలసీమ రతనాలసీమ కావాలని మల్లన్నను ప్రార్థించా...ఆయన ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం
-సముద్రంలో కలిసే నీటిని రెండు తెలుగురాష్ట్రాలు వాడుకుంటే సస్యశ్యామలం
-భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం
-సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం
-రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్ హామీలన్నీ అమలు చేస్తున్నాం...
-అభివృద్ధికి కులం, మతం ఆటంకిగా మారకూడదు
-నీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
-శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
-కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం... గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల

ప్రజాభూమిప్రతినిధి, శ్రీశైలం :-

'పూర్వీకులు మనకి సనాతన ఆలయాల్ని వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలు. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన సంపద.. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీశైలంలో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు. నిండిన ప్రాజెక్టును చూస్తే మనసు ఆహ్లాదంగా ఉంది'నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలా మారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనసు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జల



హారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం. నీటితో రాయలసీమ జలాశయాలన్నీ కళకళ్లాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీల నింపొచ్చు.

మిగతా 2లో

## సిలికాన్‌వ్యాలీ తరహాలో అమరావతిలో 'గేమ్‌ఛేంజర్'గా క్వాంటమ్ వ్యాలీ: మంత్రి లోకేశ్

-బెంగళూరులో జీసీసీ గ్లోబల్‌లీడర్లతో కలిసి రోడ్‌షో నిర్వహించిన మంత్రి లోకేశ్
- ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీలో పెట్టుబడులు పెట్టాలని పిలుపు



బెంగుళూరు :విశాఖలో పెట్టుబడులకు మరో అంతర్జాతీయ దిగ్గజ సంస్థ ముందుకొచ్చింది. మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఎన్ఎస్ఆర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పం దం చేసుకుంది. విశాఖను ప్రపంచ గ్లోబల్ కేపబులిటీ సెంటర్ల నూతన రాజధానిగా మార్చేందుకు తమతో కలసి పనిచేయాలని మంత్రి నారా లోకేశ్ కోరారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లపై పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. దేశంలో ప్రతిష్టాత్మక జీసీసీ సంస్థల ప్రతినిధులతో కలిసి బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో మంత్రి లోకేశ్ రోడ్ షో నిర్వహించారు. సిలికాన్ వ్యాలీ తరహాలో టీసీఎస్, ఐబీఎం, ఎల్&టీ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమరావతిలో మరో 6 నెలలలో క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం అవుతున్నట్లు మంత్రి లోకేశ్‌వివరించారు.

ఐటీ హబ్‌గా విశాఖ మహానగరం: దేశ సాంకేతిక విప్లవంలో ఇదో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని అన్నారు. విశాఖ మహానగరం ఐటీ హబ్‌గా తయారవుతుందని వివరించారు.

మిగతా 2లో

## ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి.. ప్రెస్టీజ్ గ్రూప్‌కు మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం

బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ
ఏపీ రియాల్టీ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానం
అమరావతి, విశాఖ, రాయలసీమలో అభివృద్ధిని వివరించిన లోకేశ్



'ప్లగ్ అండ్ ప్లే' మోడల్‌కు సహకరించాలని విజ్ఞప్తి



2


పెట్టుబడుల అంశాన్ని పరిశీలిస్తామన్న ప్రెస్టీజ్ గ్రూప్
ఏడాదిలోనే రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్న మంత్రి



## హైదరాబాద్‌లో వైఎస్‌కు మెమోరియల్ : షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,ఇడుపులపాయ

హైదరాబాద్‌లో వైఎస్ఆర్ మెమోరియల్ ఏర్పాటు చేయాలని సోనియా గాంధీకి షర్మిల లేఖ రాశారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజల గుండెల్లో YSR గారిది చెరగని ముద్ర వేశారని.. మహానేత మరణించి 16 ఏళ్లు దాటినా ఆయన వర్ధంతి, జయంతి వేడుకలకు నివాళులు అర్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలో మెమోరియల్ లేకపోవడం బాధాకరమన్నారు. YSR మరణానంతరం అనాడు మెమోరియల్ ఏర్పాటు చేస్తామన్న హామీ అమలు కాకుండా పోయిందని ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈ విషయంలో ప్రత్యేకంగా చొరవ చూపాలని సోనియాను కోరారు. వైఎస్ 76వ జయంతి సందర్భంగా కడప జిల్లా ఇడుపులపాయలో ఆయన ఘాట్ వద్ద తల్లి విజయమ్మతో కలిసి వైఎస్ షర్మిల ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల తండ్రి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మా నాన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారని అలాంటి వ్యక్తికి హైదరాబాదులో ఓ మెమోరియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని షర్మిల తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నానన్న షర్మిల, తెలంగాణ వాసులు హైదరాబాద్ వాసులు వైఎస్ జయంతి వర్ధంతికి అక్కడే స్మరించుకునే అవకాశం ఉంటుందని సూచించారు. హైదరాబాదులో స్మృతి వనం ఏర్పాటు చేయాలని ఇప్పటికే సోనియాగాంధీని కలిసి విజ్ఞప్తి చేయడంతో పాటు ఆమెకు లెటర్ కూడా రాసినట్లు షర్మిల గుర్తు చేశారు. వైఎస్ మరణించిన తర్వాత ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 700 మంది చనిపోయారని, ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా ముందుకు వెళ్తానని షర్మిల స్పష్టం చేశారు.



## టీటీడీ ఏఈవో రాజశేఖర్ బాబుపై వేటు!

అన్యమత ప్రార్థనలకు హాజరవుతున్న టీటీడీ ఏఈవో..ఓ భక్తుడి ఫిర్యాదు
విచారణ జరిపిన టీటీడీ విజిలెన్స్ అధికారులు

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఏఈవో రాజశేఖర్ బాబుపై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన అన్యమత ప్రార్థనలకు హాజరవుతున్నాడని టీటీడీ నిర్ధారించింది. ఈ మేరకు రాజశేఖర్ బాబును విధుల నుంచి సస్పెండ్ చేసింది. రాజశేఖర్ బాబు గత కొంతకాలంగా పుత్తూరులో అన్యమత ప్రార్థనలకు హాజరవుతున్న విషయాన్ని ఓ భక్తుడు ఫొటోలు తీసి టీటీడీ దృష్టికి తీసుకువచ్చాడు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న టీటీడీ విజిలెన్స్ విభాగం విచారణ చేపట్టి, రాజశేఖర్ బాబు ప్రతి ఆదివారం నాడు అన్యమత ప్రార్థనా మందిరానికి హాజరవుతున్నట్టు గుర్తించింది. ఇది టీటీడీ నియమావళికి విరుద్ధం కావడంతో, ఆయనపై తాజాగా చర్యలు తీసుకున్నారు.



మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం వైయస్ఆర్ జిల్లా ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద వైయస్ఆర్ సతీమణి వైయస్ విజయమ్మ, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, వైయస్ఆర్‌సీపీ నేతలు నివాళులర్పించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## రాజ్యాంగంతోనే రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం : సీజేఐ జస్టిస్ గవాయ్



న్యూఢిల్లీ:రాజ్యాంగం ద్వారానే పౌరులకు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం దక్కుతుందని అంబేద్కర్ చెప్పారని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. దేశంలో అన్నింటికన్నా రాజ్యాంగమే అత్యున్నతమైనదని చెప్పిన అంబేద్కర్, న్యాయవ్యవస్థపై కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం చేసుకోకుండా ఉండకుండా స్వేచ్ఛగా ఉండాలని ఆకాంక్షించారన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. పౌరుల హక్కులను కాపాడేందుకు న్యాయవ్యవస్థ కాపలాగా ఉండాలని అంబేద్కర్ తెలిపారని పేర్కొన్నారు. యుద్ధ సమయంలో మనందరిని రాజ్యాంగం ఐక్యంగా ఉంచుతుందని అంబేద్కర్ అభిప్రాయపడినట్లు చెప్పారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## సిఎం రేవంత్ బహిరంగ చర్చకు రావాలి : కెటిఆర్

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
బహిరంగ చర్చకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి చెబుతున్నామని కెటిఆర్ అన్నారు. మంగళవారం ప్రెస్‌మీట్‌లో కెటిఆర్ మాట్లాడుతూ ... కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సిఎం చర్చకు రావాలి అని పిలుపుని చ్చారు. " బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు ? " అని అడిగారు.

సిఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించామన్నారు. బహిరంగ చర్చకు రావాలని ముఖ్యమంత్రికి మరోసారి చెబుతున్నామన్నారు. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే తాము తప్పకుండా వస్తామని తెలిపారు. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కెటిఆర్ అన్నారు.

# సంపాదకీయం

## జగన్ కి కాపు కాస్తారా ?



ఏపీలో రాజకీయం మెల్లగా మారుతోంది. రాజకీయాల్లో భావోద్వేగాలు బాగా జోరుగా పనిచేస్తాయి. వాటి వల్ల ఫలితాలు మారిపోతాయి. అయితే అలా వచ్చిన ఫలితాలను విజయాలను జాగ్రత్తగా ఒడిసిపట్టుకుని సుస్థిరం చేసుకుంటే రాజకీయం స్పీడెక్కుతుంది. పార్టీకి పది కాలలకు సరిపడా పటిష్టత చేకూరుతుంది. లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి.ఇక ఏపీలో రాజకీయాన్ని టర్న్ చేసేది పూర్తిగా గోదావరి జిల్లాలే అన్నది తెలిసిందే. ఈ జిల్లాలు కనుక ఫేస్ టర్నింగ్ ఇచ్చుకుంటే ఎంతటి మహామహులైనా కూడా చతికిల పడాల్సిందే ఎంతటి ఘనమై న విజయాలు సాధించిన పార్టీ అయినా నేల చూపులు చూడాల్సిందే.ఇది అనేకసార్లు రుజువు అయింది. ఇక చూస్తే 2024 లో కూడా వైసీపీ ఘోర పరాజయానికి టీడీపీ కూటమి అద్భుతమైన విజయానికి గోదావరి జిల్లాలు కీలక పాత్ర పోషించాయి. అక్కడ ఉన్న బలమైన సామాజిక వర్గం వన్ సైడెడ్ గా కూటమి వైపు మొగ్గు చూపించడంతో వైసీపీకి ఒక్కటంటే ఒక్క సీటు దక్కలేదు. వారాహి సభలలో పవన్ ఇచ్చిన నినాదం వైసీపీకి ఒక్క సీటూ దక్కరాదని, అది బ్రహ్మాండంగా పనిచేసింది. అయితే గిర్రున ఏడాది తిరిగాక ఇపుడు గోదావరి రాజకీయం ఎలా ఉంది అన్న చర్చకు వస్తే కనుక మెల్లగా కొంత మార్పు వస్తోంది అని అంటున్నారు. హాట్ ఫేవరేట్ గా ఉన్న జనసేన పార్టీకి కూటమి ప్రభుత్వంలో అతి ముఖ్య పాత్రతో పాటు ఏదో నాటికి పవన్ సీఎం అవుతారు అన్న ఆశతో మద్దతుగా నిలిచిన బలమైన సామాజిక వర్గం ఇపుడు ఏ రాయి అయితేనేంటి అన్న వేదాంత చింతనలో పడిందని అంటున్నారు. ఏపీలో ఎలా చేసినా ఏమి చేసినా వస్తే చంద్రబాబు లేకపోతే జగన్ మాత్రమే సీఎంలు అవుతున్నారు అన్నది విభజన తరువాత గత మూడు ఎన్నికలూ నిరూపిం చాయి. ఇక కొత్తగా జనసేన మంచి విజయాన్ని 2024 ఎన్ని కల్లో సొంతం చేసుకున్నా పవన్ కి ఉప ముఖ్యమంత్రి పదవి మాత్రమే దక్కింది. ఉప ముఖ్యమంత్రి పదవి బలమైన సామా జిక వర్గానికి కొత్త కాదు. ఎందరో ఆ పదవిని చేపట్టారు. దాంతో కుంభస్థలాన్ని కొట్టాలీ అన్న తమ లక్ష్యం ఇంకా సుదీర్ఘంగానే ఉంది అన్నది కూడా అర్ధం అవుతోంది అంటు న్నారు. చంద్ర బాబే మరో 15 ఏళ్ల పాటు సీఎం గా ఉండాలని పవన్ కళ్యాణ్ ఇస్తున్న స్టేట్మెంట్స్ పరి పరి విధాలుగా ఆలోచ నలు ఆ సామా జిక వర్గంలో కలుగ చేస్తున్నాయని అంటున్నారు. ఇక కూటమి పేరుతో అంతా ఒక చోట చేరాక రాజకీయం కూడా వన్ సైడ్ గా మారాక రెండో వైపు ఏ విధంగాను సర్దుకునేందుకు చాన్స్ లేకుండా పోయింది అని మధన పడుతున్న వారు ఉన్నారు. కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవులు చేపట్టాలనుకున్న వారికి మూడు పార్టీల వల్ల మిత్రుల వాటా వల్ల కూడా ఇబ్బం దులు ఎదురవుతున్నాయి. ఇలాంటివి కూడా చాలా మందిలో వేరే ఆలోచనలు కలుగచేస్తున్నాయని అంటు న్నారు. సీఎం సీటు దక్కనపుడు పదవులు కుదించుకోవడం ఎందుకు అన్న చర్చ కూడా సాగుతోంది. దాంతో దారుణంగా ఓడించిన వైసీపీ వైపు కొంతమంది చూపు పడుతోంది అంటు న్నారు. ఎన్నిక ఎన్నికకూ తేడాను చూపిస్తూ విలక్షణమైన తీర్పు ఇచ్చే గోదావరి జిల్లాలు ఈసారి కూడా తమ మార్క్ చూపిస్తా యని అంటున్నా రు. వైసీపీలో కూడా కాపులకు సరైన ప్రాధాన్య త ఇవ్వాలని జగన్ ఆలోచనలు చేస్తున్నారు ఇక గోదావరి జిల్లాల బాధ్యతల ను రీజనల్ కో ఆర్డినేటర్ గా అక్కడ ఉన్న సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు అప్పగిం చారు. దాంతో ముందుగా గోదావరి జిల్లాల నుంచే నరుక్కు రావాలని వైసీపీ చూస్తోంది అంటున్నారు. ఇక లోతుగా విశ్లేషించుకుంటే రాజకీయం ఎపుడూ ఒక్కలా ఉండదు, అది పారే నదిలా ప్రవహి స్తూనే ఉంటుంది అలా చూస్తే కనుక వైసీపీ మం చి రోజు ల కోసం తపన పడుతోంది. తమకు బలమైన ఆసరా దొర కాలని కోరుకుంటోంది. కాపు కాసే వారి కోసం అన్వేషి స్తోంది. రాజకీ యంగా వస్తున్న మార్పులు వైసీపీకి ఏ మాత్రం అనుకూ లంగా మారిగా గోదావరి తీరంలో తిరిగి ఫ్యాన్ రెక్కలు తిరిగే అవకాశం ఉంది అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# జలాలే మన సంపద..

మొదటిపేజీ తరువాయి
రోజుకు 17 టీఎంసీల చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు. గంగమ్మను పూజిస్తే కరవు ఉండదు'భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంపద..జలాలుంటే సందప సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం... శక్తి పీఠం. మల్లికార్జున స్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వాయర్ గుర్తొస్తాయి. దేవుణ్ని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలు ఉండవు. గతంలో కరవు వల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పం ఉంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు. మరో వారంలో జీడిపల్లికి నీళ్లు'నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500 కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ..నా రాయలసీమ అని కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వ తేదీనే పంపులు ప్రారంభించి 15వ తేదీన జీడిపల్లికి నీళ్లు తీసుకెళ్తాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులపై పేటెంట్ హక్కు ఎన్డీయే ప్రభుత్వానిదే. హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట...ఇలా అన్ని ప్రాజెక్టులు మన ప్రభుత్వమే నిర్మించింది.' అని సీఎం గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి'నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది' అని సీఎం ఆకాంక్షించారు. పోలవరం వల్లే సీమకు నీళ్లు'2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా...గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీలు వాడి.. .ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం...ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీల నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీలు ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీలు తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం...ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు.' అని సీఎం వివరించారు. సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్'సీమకు ఏం చేయాలో నా వద్ద బ్లూ ప్రింట్ ఉంది. దేశంలో ఎక్కడా లేని విధంగా సీమలో రహదారి వ్యవస్థ ఉంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చుతాం. గతంలో సీమలో జొన్నలు, సజ్జలు, రాగులు



తినేవారు...ఎన్టీఆర్ వచ్చాక రూ.2లకే కేజీ బియ్యం ఇచ్చాక అందరూ తెల్ల అన్నంకు అలవాటు పడ్డారు. కానీ ఇప్పుడు ఆహారంలో మార్పులు వచ్చి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పండ్లకు మంచి డిమాండ్ వచ్చింది. దానికి అనుకూలమైన ప్రాంతం మన రాయలసీమ. గతంలో మన ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఇప్పుడు మళ్లీ 90 శాతం సబ్సిడీ అందిస్తున్నాం.' అని సీఎం అన్నారు.

ఏ జిల్లాకు ఏం చేయాలో స్పష్టత ఉంది'ఎప్పుడూ లేని విధంగా సీమకు పరిశ్రమలు తరలి వస్తున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు అవుతున్నాయి. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీతో కరెంట్ ఉత్పత్తి చేసుకోవచ్చు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఏ జిల్లాకు ఏం చేయాలో నాకు స్పష్టత ఉంది. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, కాళహస్తి, కాణిపాకం, అహోబిలం, కడప దర్గా, మంత్రాలయం, పుట్టపర్తి వంటి ఆలయాలు మనకు పెద్ద ఆస్తులు. రాయలసీమలో ఆధునిక దేవాలయాలైన శ్రీశైలం ప్రాజెక్టు, జీడిపల్లి, పీఏబీఆర్, పెన్నార్, చాగల్లు, గండికోట, బ్రహ్మంసాగర్, భైరవానితిప్ప, గొల్లపల్లి, అడవిపల్లి, అవుకు, సర్వారాయసాగర్, మల్లెమడుగు, కండలేరు, సోమశిల వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రిజర్వాయర్లను నేను దేవాలయాలుగా భావిస్తున్నా. కోరికలు తీర్చమని, చల్లగా చూడాలని దేవుడికి పూజలు చేస్తాం. రిజర్వాయర్లకు, జలాశయాలకు కూడా పూజలు చేస్తే భూతల్లి కూడా చల్లగా ఉండి మన సంపదను పెంచుతుంది' అని అభిప్రాయపడ్డారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం'ప్రాధాన్యతా క్రమంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. నదులు అనుసంధానం చేయాలి. వంశధార-పోలవరం, పోలవరం – బనకచర్లకు నీళ్లు రావాలి. అప్పుడు కృష్ణానదికి ఎక్కువ నీళ్లు రాకపోయినా కరవు ఉండదు. తెలుగుగంగ, కేసీ కెనాల్, ఎస్ఆర్బీసీ, నగరి గాలేరు, హంద్రీనీవా కింద ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలో 1,004 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం 554 టీఎంసీ నీళ్లు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నాయి. మరో 450 టీఎంసీలు వస్తే రాష్ట్ర జలాశయాలన్నీ కళకళలాడతాయి. మన ఆదాయం పెంచుకోవడానికి మెట్ట పంటలు కూడా వేయాలి.' అని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం'ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. ఆదాయాన్ని పెంచి సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తాం. దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాం. గత ప్రభుత్వానికి రూ.వెయ్యి పెంచడానికి 5 ఏళ్లు పట్టింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తున్నాం. కిడ్నీ పేషంట్లకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. 204 అన్న క్యాంటీన్లు పెట్టాం. మరో 70 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదాన సత్రాలు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాము. రైతులకు కూడా అన్నదాత సుఖీభవ అందిస్తాం. మహిళలు జిల్లాలో ఎక్కడ తిరగాలన్నా ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు' అని ప్రకటించారు. భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం'సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అదనంగా ఇవ్వాలంటే నీటి సంపద పెంచుకోవాలి. సాగునీటి సంఘాలు, డ్వాక్రా, విద్యా కమిటీలు నేనే తీసుకొచ్చాను. రాష్ట్రంలో 6,047 సాగునీటి సంఘాలు, 267 పంపిణీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలున్నాయి. ఈ సంఘాలన్నింటితో త్వరలో అమరావతిలో సమావేశం నిర్వహిస్తాం. ఏం చేయాలో చెప్పి అధికారాలు, నిధులు సమకూర్చుతాం. చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, జలాశయాల నుంచి వచ్చే నీళ్లన్నీ వాడుకుంటాం. భూగర్భ జలాలు కూడా పెంచుకుని భూమిని కూడా జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు వెయ్యి అడుగులకు పడిపోయాయి. అందుకే సాగునీటికి సంఘాలకు బాధ్యతలు అప్పగించి పెంచేందుకు చర్యలు ప్రారంభిస్తాం' అని అన్నారు. ప్రజలే ప్రత్యక్ష దేవుళ్లు 'రైతులు ముందుకొస్తే పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తాం. ఉత్పత్తి అయిన విద్యుత్తులో రైతులు వినియోగించుకోగా మిగిలింది ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. నేను తెచ్చే ప్రతి విధానం ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికే. జలాశయాలన్నీ నీళ్లతో నిండాలని, పుష్కలంగా నీరు అందుబాటులో ఉండాలని మల్లికార్జునస్వామిని కోరుకుంటున్నా. పరోక్షంగా వరాలు ఇచ్చేది దేవుడు...ప్రత్యక్షంగా సహకరించేది ప్రజా దేవుళ్లు. మంచి పనులకు కులం, మతం, ప్రాంతం అడ్డం రాకూడదు. ఏ ప్రభుత్వ విధానాల వల్ల మీకు మంచి జరుగుతుందో చూసుకుని మద్ధతుగా నిలిస్తే మీ పిల్లల భవిష్యత్ బాగుంటుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

## సిలికాన్‌వ్యాలీ తరహాలో అమరావతిలో 'గేమ్‌ఛేంజర్'గా క్వాంటమ్ వ్యాలీ

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ కోసం ఒక ప్రత్యేకమైన ఇన్నోవేషన్ క్యాంపస్ స్థాపించేందుకు ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఎన్ఎస్ఆర్ సంస్థ ముందుకొచ్చింది. మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటు చేస్తామని మంత్రి లోకేశ్‌సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ క్యాంపస్ ద్వారా ఎన్ఎస్ఆర్ సంస్థ రాబోయే ఐదేళ్లలో 10 వేలకుపైగా ఉద్యోగాలు కల్పించనుంది.

ప్రతిష్టాత్మక సంస్థలకు గమ్యస్థానంగా: ప్రపంచస్థాయి ప్రతిభ, బలమైన మౌలిక సదుపాయాలు, విజనరీ లీడర్ షిప్ మేలు కలయికగా ఉన్న విశాఖ మహానగరం అద్భుతాలు సృష్టిస్తుందని ఎన్ఎస్ఆర్ సంస్థ సీఈవో లలిత్ అహూజా అన్నారు. విశాఖలో తాము ఏర్పాటుచేసే ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచస్థాయి ప్రతిష్టాత్మక సంస్థలకు గమ్యస్థానంగా మారబోతోందని చెప్పారు. ఆర్థిక వృద్ధి వ్యూహంలో గ్లోబల్ కేపబులిటీ సెంటర్లదే కీలకపాత్రన్న మంత్రి లోకేశ్ కొద్దినెలల సమయంలోనే ఈ రంగంలో అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించడం తమ తొలి విజయమని తెలిపారు. జీసీసీల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, క్లౌడ్, ఏఐ సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజనీరింగ్‌ను బలోపేతం చేస్తూ టాలెంట్ పైప్ లైన్ కోసం పలు కంపెనీలతో కలసి పనిచేస్తున్నామని వివరించారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ రాకతో ఐటీ, జీసీసీ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు సాధించాలనే తమ లక్ష్యంలో 12 శాతం ఇప్పటికే నెరవేరిందని మంత్రి లోకేశ్ ప్రకటించారు.

## ఏపీ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి.. ప్రెస్టీజ్ గ్రూప్‌కు మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం

బెంగళూరు:ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ప్రెస్టీజ్ గ్రూప్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు బెంగళూరులో ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాయాద్ నౌమాన్‌లతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ప్రస్తుతం పూర్తి అనుకూల వాతావరణం ఉందని ఈ సందర్భంగా ఆయన వారికి వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని లోకేశ్ వారికి వివరిస్తూ, "సుమారు రూ.65 వేల కోట్ల వ్యయంతో అమరావతి రాజధాని పనులు వేగంగా సాగుతున్నాయి.

గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. మరోవైపు రాయలసీమలో రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి" అని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలోనే వివిధ సంస్థలు రాష్ట్రంలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టాయని ఆయన గుర్తుచేశారు. ఏపీలో 'ప్లగ్ అండ్ ప్లే' పద్ధతిలో మౌలిక వసతుల కల్పనకు సహకరించాలని లోకేశ్ కోరారు. మంత్రి విజ్ఞప్తిపై ప్రెస్టీజ్ గ్రూప్ ఛైర్మన్ ఇర్ఫాన్ రజాక్ సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలను తప్పకుండా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా, దేశంలోని 13 ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న ప్రెస్టీజ్ గ్రూప్ ఇప్పటివరకు 350కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. రియల్ ఎస్టేట్ రంగంలో క్రిసిల్ డీఏ1+ రేటింగ్ పొందిన ఏకైక భారతీయ సంస్థ ఇదే కావడం గమనార్హం.

## రాజ్యాంగంతోనే రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం

మొదటిపేజీ తరువాయి
రాజ్యాంగం నిశ్చలంగా ఉండదని, ఇది ఎప్పుడూ మారుతూ ఉంటుందని అంబేద్కర్ అన్నారని తెలిపారు. దేశాన్ని పాలించేవారు కుల, మతాలను దాటి కష్టపడి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని సూచించినట్లు తెలిపారు.

అంతకుముందు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌ను మహారాష్ట్ర అసెంబ్లీ సన్మానించింది. అత్యున్నత న్యాయ పీఠాన్ని అందకున్న ఆయనను అభినందిస్తూ మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. జస్టిస్ గవాయ్‌ను శాసనసభ తరఫున ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సన్మానించారు. జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు. సీజేఐ జస్టిస్ గవాయ్ తండ్రి ఆర్ఎస్ గవాయ్ బిహార్, కేరళ గవర్నర్‌గా పనిచేశారు. అంబేద్కర్ వాది అయిన ఆర్ ఎస్ గవాయ్ పార్లమెంట్ సభ్యులుగా కూడా పనిచేశారు. 1985లో లా ప్రాక్టీస్ ప్రారంభించిన తర్వాత, భోసలే వంటి సీనియర్ న్యాయవాదులతో కలిసి పనిచేసి అనతికాలంలోనే స్వతంత్రంగా ప్రాక్టీస్ మొదలుపెట్టారు. ఆ తర్వాత మునిసిపల్ కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు, కార్పొరేషన్లకు స్టాండింగ్ కౌన్సిల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. నాగ్‌పూర్ బెంచ్‌లో కెరీర్ ప్రారంభించిన ఆయన తన పట్టుదలతో సీజేఐ స్థాయి వరకు ఎదిగారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా బాధ్యతలు చేపట్టిన రెండో దళిత వ్యక్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్ రికార్డు సాధించారు. 2000లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అనంతరం నాగ్‌పూర్ బెంచ్‌లో ప్రభుత్వ ప్లీడర్ అయ్యారు. 2003లో హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2005లో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తించారు.

2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్న 2025 మే 14న భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, ఆయన పదవీకాలం 2025 నవంబర్ 23వరకు ఉంటుంది. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన జస్టిస్ గవాయ్ ఆరేళ్ల కాలంలో సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామిగా ఉన్నారు. అనేక సంచలన కేసుల తీర్పుల్లో భాగస్వామిగా జస్టిస్ గవాయ్ ఉన్నారు.

# వైయస్సార్ ఆశయాలు కొనసాగిస్తాం

## ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సంచలనాత్మకమైన సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్సార్ ఆశయాలు కొనసాగిస్తామని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. వైయస్సార్సీపి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్, దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి జగదంబా జంక్షన్ లో ఉన్నవైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ వైయస్సార్ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే మహోన్నత వ్యక్తి అని, అటువంటి నేతకు వారసుడిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆశయాలు కొనసాగిస్తూ పేదలకు తండ్రికి మించిన పథకాలను అందించారన్నారు. కానీ నేడు మోసాలు అబద్ధాలతో అందలం ఎక్కిన కూటమి ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు వెన్నుపోటు పొడిచిందన్నారు. మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ అయిన చంద్రబాబు సూపర్ సిక్స్ హామీతో గారిడి పాలన చేస్తున్నాడని ఆరోపించారు. విద్యాశాఖ మంత్రిగా లోకేష్ అనర్హుడని, కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ప్రశ్నిస్తున్న నేతల అక్రమ కేసులు పెట్టి గొంతు నొక్కాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. చేతకాని ప్రభుత్వంలోపవన్ కళ్యాణ్ ఇప్పటికైనా దూరమయ్యి ఐదు కోట్ల ఆంధ్ర ప్రజల నమ్మకం పై ప్రశ్నించాలని వాసుపల్లి అన్నారు. ఎప్పుడు ఎన్నికలు పెట్టిన గెలిచేది వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని వాసుపల్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు,సీనియర్ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా వై.యస్.ఆర్ జయంతి వేడుకలు..

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడు వైఎస్సార్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గుర్తు చేసుకున్నారు.ఈ మేరకు జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెం,ఇందిరా గాంధీ పార్కులో డా" వై.యస్ రాజసేకరరెడ్డి విగ్రహం వద్ద 24వార్డు కార్పొరేటర్ సాడి పద్మరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటంగ్ మరియు పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో..49వార్డు ఏ ఎస్ ఆర్ నగర్ డా" వై.యస్ రాజసేకరరెడ్డి విగ్రహం వద్ద 49వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో పేదలకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో.. విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని డా" వై.యస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పేదలకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ..సంక్షేమానికి పర్యాయపదం వైఎస్సార్ అని ఆయన అమలు చేసిన పథకాలను పొందిన లబ్ధిదారులు నేటికీ ఆయన పేరును స్మరించుకుంటున్నారని గుర్తు చేసుకున్నారని అన్నారు.వైఎస్సార్ చనిపోయి 16 ఏళ్లవుతున్నా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,బర్కత్ అలీ,వార్డు అధ్యక్షులు గుడ్ల అశోక్ కుమార్ రెడ్డి,ఐ.రవికుమార్,గుజ్జు వెంకటరెడ్డి,నీలి రవి,పెడాడ రమణికుమారి, సప్పంగి శ్రీనివాసరావు,బొగ్గు శ్రీను,అంబటి శైలేష్,సునీల్,కర్రీ రామా రెడ్డి,కర్రీ మురళీ కృష్ణ రెడ్డి,దల్లి రామ క్రిష్ణరెడ్డి,శ్రీదేవి వర్మ,సారిపల్లి సంతోష్,పద్మశేఖర్,జక్కపూడి సత్యనారాయణ,మువ్వల సంతోష్,24,49 వార్డులు సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక కుటుంబానికి అన్ని విధాలా ఆదుకొంటాం

## - టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజా భూమి కడప



వేంపల్లె మండలం చింతలమడుగు పల్లెలోని పక్కీర్ పల్లెకు చెందిన బాలిక కుటుంబానికి అన్నివిధాలా ఆదుకొంటామని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.కడప రిమ్స్ లో చికిత్స పొందుతున్న చింతలమడుగుపల్లె లోని పక్కీర్ పల్లెకు చెందిన సుమియా అనే బాలికను పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. గొర్రెలను మేపు కొనేందుకు వెళ్లిన బాలికను కొందరు యువకులు వెంబడించడంతో బాలిక కొండ ప్రాంతాలోకి వెళ్లి పోవడంతో కొన్ని గంటల పాటు అదృశ్యం కావడం జరిగింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి బాలిక సుమియాను తల్లిదండ్రులకు అప్పగించడం పాటు కడప రిమ్స్ కు తరలించారు. విషయం తెలుసుకున్న పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కడప రిమ్స్ కు వెళ్లి సుమియాను పరామర్శించడంతో పాటు బాలిక కుటుంబ సభ్యులను సంఘటనపై విషయం అడిగి తెలుసుకున్నారు. భయపడ్డ వద్దని అన్ని రకాలుగా సహయ సహకారం అందిస్తామని బిటెక్ రవి తెలిపారు. బాలికను మైరుగైన వైద్యం చేయాలని వైద్యులను కోరారు. నిందితులను కఠినంగా శిక్షించేందుకు పోలీసులు చర్యలు తీసు కొంటారని బాలిక తల్లిదండ్రులకు హమీ ఇచ్చారు. పోలీసు స్టేషన్ పై చెందిన అల్లరి మూకలు దాడి చేయడం సరైంది కాదని అన్నారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల బాలిక ఆచూకి తెలుసుకోగలిగినట్లు చెప్పారు. పోలీసుల పని తీరుకు అభినందనలు అన్నారు. బీటెక్ రవి వెంట వేంపల్లి టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, డక్క రమేష్, మహమ్మద్ ఇనాయతుల్లా, వేమా కుమార్ లతో పాటు పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

# 40 అంగన్వాడి కేంద్రాల టీచర్లకు ఇండక్షన్ స్టవులు , వంట సామాగ్రి పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణం అంబేద్కర్ భవనం పిఠాపురం శాసనసభ్యులు మరియు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి నాయకులు జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్రావు మరియు టిడిపి పార్టీ ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల టీచర్లకు ఎలక్ట్రికల్ ఇండక్షన్ స్టవ్లు మరియు వంట సామాగ్రి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల టీచర్ మరియు ఆయా కష్టాలను గుర్తించి అందించడం చాలా ఆనందదాయకమని అన్నారు. అనంతరం అంగన్వాడి సీడీపిఒ సిహెచ్.ఎస్.కె దుర్గదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఎలక్ట్రిక్ ఇండక్షన్ స్టవ్లు వంట సామాగ్రి, అలాగే ప్రతి కేంద్రానికి ఒక ఊయల ఇవ్వడం జరిగిందని ఈ ఊయల ద్వారా ఎవరైనా కొన్ని అన్వార్య కారణాల వలన పసిబిడ్డలను పెంచ్చలేని స్థితిలో ఉంటే తీసుకుని వచ్చి ఆ ఊహలలో వదిలి వెళ్ళవచ్చని ఇది కూడా మూడు చోట్ల ఇవ్వడం జరిగిందని ఇంకా మరికొన్ని సౌకర్యాలు అంగన్వాడి కేంద్రంలో కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు జనసేన నాయకులు టిడిపి నాయకులు అంగన్వాడి సీడీపిఒ సిహెచ్.ఎస్.కె దుర్గదేవి, సూపర్వైజర్స్, డిసిపియు కాన్సిలర్ దుర్గరాణి, అంగన్వాడీ టీచర్లు ఆయాలు జనసేన వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన సముదాయ నిర్మాణానికి కృషి: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన నూతన భవన సముదాయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని వైసీపీ అధినేత వైయస్ జగన్ హామీ ఇచ్చారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను పురస్కరించుకుని పులివెందులకు విచ్చేసిన జగన్ ను మంగళవారం బాకరాపురం వైసీపీ కార్యాలయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న భవన నిర్మాణం పరిస్థితులను జగన్ కు వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన వైయస్ జగన్ భవన నిర్మాణం పూర్తయ్యేందుకు తన వంతు కృషి చేస్తాన ని హామీ ఇచ్చినట్లు రాజు ఈ సందర్భంగా వెల్లడిం చారు. రాజు మాట్లాడుతూ చాలా కాలం నుంచి ప్రజాహితం కోసం స్నేహిత అమృత హస్తం సేవాస మితి ఆధ్వర్యంలో విశిష్ట సేవలు అందిస్తూ వస్తు న్నామన్నారు. సంస్థ సేవలను మరింత విస్తృతం చేయడానికి అందరి సలహా మేరకు భవన నిర్మాణా నికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇందులో భాగంగా స్థలం వితరణంగా ఇచ్చారన్నారు. అలాగే బోరు, బోరు తో పాటు విద్యుత్ మోటారు. కరెంటు సౌకర్యము ఏర్పాటు చేశానని తెలిపారు. ప్రస్తుత ము భవన నిర్మాణం పునాదుల వరకే పూర్తయిం దని తెలిపారు. ఈ స్థితిలో మాజీ ముఖ్యమంత్రి జగన్, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి లు భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామని హామీ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

# ఘనంగా రామాయపల్లె నుండి పిర్లకు సానికెలు, తీసుకెళ్లిన గ్రామ ప్రజలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రామాయపల్లె గ్రామంలో గత 40 సంవత్సరాల నుండి పిడుగు వారి పూర్వీకుల ఆచారం ప్రకారం గ్రామ ప్రజల సహకారంతో పీర్ల పండుగ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఉద్దికట్ట వీధిలో వెలసిన మౌలాలి , పెద్ద పేరయ్య స్వాములవారికి సానికెలు , గంధము, రెండు ట్రాక్టర్లతో ఎద్దుల బండి మొద్దులతో ప్రతి ఇంటి నుండి సాగ్యం ,తీసుకొని మంగళ వాయిద్యాలతో డప్పుల కర్ర సాములు, పిల్లల కోలాటం, డీజే బాక్సులతో వైభవంగా నిర్వహించారు. అలాగే పిల్లలకు ఆరోగ్యం బాగుండాలని, పెద్దలకు, పంటలు బాగా పండాలని, కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఆరోగ్య పరిస్థితి బాగుండాల ని , ప్రతి సంవత్సరం ఈ విధంగా రామాయపల్లి గ్రామంలోని ప్రజలు స్వామివారికి గంధం తీసుకురావడం జరుగుతుంది, అనంతరం రేపు ఉదయం గ్రామంలో చిన్న పెద్దలకు అందరికీ భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగింది అందువలన ప్రతి ఒక్కరు కూడా ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని మనవి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రామయ్య పల్లె గ్రామంలోని పిడుగు మస్తాన్, బొగ్గారపు రమణయ్య, పిడుగు పేరయ్య, పిడుగు నారాయణ, గుర్రాల చిన్న నారాయణ, పిడుగు గాంధీ, బొగ్గవరపు మస్తాన్, పిడుగు సిద్దయ్య, పిడుగు పెద్ద పేరయ్య, పిడుగు శ్రీధర్, పిడుగు రజిని, పిడుగుశ్రీకాంత్, అకిదాసరి కిషోర్, బాలు, అల్లూరి అంకయ్య, మధుసూదన్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ పెదకుడాలలో కె.కరుణా దేవి పులివెందులకు, బి.గురు కృష్ణవేణి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బలపనూరుకు, కుమార స్వామి రెడ్డి , పి ఈ టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల సొంత కొవ్వూరు కు బదిలీపై మంగళవారం వెళ్లారు. అలాగే సుబ్బరత్నమ్మ రికార్డ్ అసిస్టెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పులూరు కు వెళ్లడం జరిగింది. వీరందరూ పాఠశాలలో సుదీర్ఘం గా 8 సంవత్సరాలు చేసిన సేవలకు గుర్తింపుగా పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో బదిలీపై వెళ్లిన కరుణా దేవి పాఠశాల విద్యార్థులందరికీ విందు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి బదిలీలు ఎక్కడ ఉన్నా పిల్లలకు చక్కగా పాటలు చెప్పడమే ఉపాధ్యాయుల లక్ష్యం అన్నారు.ఈ సన్మాన కార్య క్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ 2 బి.రామకృష్ణయ్య ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి: సీపీఎం డిమాండ్

ప్రజా భూమి చిలమత్తూరు



మండలం వెంకటాపురం గ్రామంలో ప్రభుత్వానికి చెందిన చెరువు భూమిని సాగు భూమిగా పేర్కొంటూ పంచాయతీ కార్యదర్శి చేసిన గ్రామసభ తీర్మానం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఇప్పటికీ ఆ భూమిలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణం జరుగుతుండగా, ఇలా అక్రమంగా తీర్మానం చేయడాన్ని సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. దీనివల్ల పాఠశాల భవిష్యత్తుకు ప్రమాదం ఏర్పడుతోందని, విద్యార్థుల హక్కులను కాలరాసే ప్రయత్నమని అభిప్రాయపడ్డారు. కార్యదర్శి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం మండల నాయకులు తహశీల్దార్ నటరాజ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీకి సంబంధం లేని ప్రభుత్వ భూమిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎలా తీర్మానం చేస్తారని సాగు భూమిగా ఇవ్వడాన్ని సిపిఎం నాయకులు ప్రశ్నించారు. ఈ తీర్మానం హైకోర్టులో రిట్‌కు ఆధారంగా మారడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడేందుకు బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర, సుధాకర్, నాగరాజు, రామాంజీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలో మాజీ సిఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పి ఆర్ టి సర్కిల్లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు నివాళు లర్పించారు.వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి కార్యాలయం నుంచి పి ఆర్ టి సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అందించారన్నారు. అదే విధంగా ప్రత్యేకంగా ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లను కల్పించారు అని పేర్కొన్నారు. వైయస్ఆర్సీపీ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి బుచ్చిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీవారసత్వాన్ని అందిపుచ్చుకున్న మన ప్రియతమ నాయకులు మన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు, కులాలకు, మతాలకు, అతీతంగా పరిపాలన అందించారు అని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కార్యాలయంలో మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 31 మంది వైసీపీ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మాసపల్లి సాయికుమార్, బుచ్చి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, చందమూరు నారాయణరెడ్డి, కేతా లోకేష్, గోరకాటి పురుషోత్తం రెడ్డి, అత్తర్ జిలాన్ భాష, చింత ఎల్లయ్య, బ్రహ్మయ్య ఆచారి, మేడాపురం వెంకటేష్,చాంద్ భాషా,అమీర్ భాషా,బాల్ రెడ్డి, నీలూరి ప్రకాష్,కత్తె పెద్దన్న,సంజీవ్ మోహన్,వార్డ్ ఇంచార్జ్ లు కౌన్సిలర్లు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయినాధుని దర్శించండి బాబాకృపకుపాత్రులుకండి..!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి పాతపేట శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలోని సాయినాధుని దర్శించి ఆయన కృపకు పాత్రులు కావాలని ఆలయ ధర్మకర్త వీరంగారి రమేష్ రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. ఆషాడ శుద్ధ పౌర్ణమి తిథికి సరియగు 10 వ తేదీ గురువారం శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మహోత్సవానికి విచ్చేసి భక్తులు సాయినాధుని కృపాకటాక్షాలు పొందవలసిందిగా ఆయన పేర్కొన్నారు. 09.07.25 వ తేదీ బుధవారం ఉదయం ఆలయంలో కాగడ హారతి (సుప్రభాత సేవ) సాయినాధుల క్షీరాభిషేకం, సర్వదర్శనం, ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటలకు ధూప్ హారతి, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం కలశ స్థాపనం, రాత్రి 9 గంటలకు శేజ్ హారతి (పవళింపు సేవ) ఉంటుందన్నారు. ఈ రెండు రోజులు దాత మావిళ్ళపల్లి శాంతారామ్ అన్నదానం మరియు ప్రసాద వితరణ నిర్వహిస్తార న్నారు. 10 వ తేదీ మధ్యాహ్నం అన్నసంతర్పణ సాయంత్రం ఏడు గంటలకు గ్రామోత్సవం (ఊరేగింపు ) ఉంటుందని భక్తాదులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని రమేష్ రెడ్డి కోరారు. ఆలయంలో నిత్య పూజ ఆలయ నిర్వహణ ఆలయ అభివృద్ధి ఇతరిత్రా కార్యక్రమా లకు భక్తాదులు ఇతోధికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఘనంగా వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలు

ప్రజా భూమి, చంద్రగిరి



చంద్రగిరి నియోజక వర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో అట్టహాసంగా జరిగిన మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ ఆర్ జయంతి వేడుకలు..ప్రతి మండల కేంద్రంలో భారీ కేక్ కటింగ్, అన్నదానం పంపిణీ.చంద్రగిరి ఏరియా ఆసుపత్రిలో ప్రసవ తల్లులు, రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ.తిరుపతి రూరల్ మండలం లింగేశ్వర నగర్ పంచాయతీలో పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం.కుంట్రపాకంలో మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం.. గ్రామస్తులకు అల్పాహారం వితరణచిగురువాడ పంచాయతీలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గజ మాలతో నివాళులు, స్వీట్లు పంపిణీ.ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని రణధీరపురం వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు, స్థానికులకు బిర్యానీ పంపిణీ.రామచంద్రాపురం మండలం నెన్నూరు, నెమలగుంట్లపల్లి గ్రామాల్లో పెద్ద ఎత్తున జరిగిన వైఎస్ఆర్ జయంతి వేడుకలుచిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు, కేక్ కటింగ్.ఎర్రావారిపాళెం మండలం నెరబైలు వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు, కేక్ కటింగ్ .చంద్రగిరి, పాకాల, తిరుపతి రూరల్ మండలాల్లో జరిగిన వైఎస్ఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి.



# ప్రజల క్షేమమే రాజశేఖర్ రెడ్డి ఏ జెండా

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ - మాజీ సొసైటీ అధ్యక్షులు రాంబాబు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ప్రజల సంక్షేమమే రాజశేఖర్ రెడ్డి ఏజెంట్ అని సొసైటీ మాజీ అధ్యక్షులు కొల్లూరు రాంబాబు అన్నారు. బాబు షూరిటీ, మోసం గ్యారంటీని కూడా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోగ్యశ్రీ ప్రధాత, రైతు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన రైతు బిడ్డగా అన్నదాతల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, వారి అభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన నాయకుడు మహానేత దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఈ రోజు జీలుగుమిల్లి మండలం దర్భగూడెం పంచాయతీలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీపురం ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం ఉషారాణి, ఉప సర్పంచ్ కేతరెడ్డి రాఘవరెడ్డి ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, తాటియాకులగూడెం ఎంపీటీసీ సున్నం సురేష్ వార్డు కుమ్మరపల్లి ప్రకాష్, నాయకులు కొప్పుల చౌదర రెడ్డి, అంబటి పుల్లారెడ్డి, పైడిమర్ల ప్రసాద్ రెడ్డి, పి, పిచ్చి రెడ్డి, పి జగన్మోహన్ రెడ్డి, కంచర్ల పాండు రంగారావు, గుడెల్లి రవి, యర్ర మాల సత్యనారాయణ, అక్కిసెట్టి ప్రసాద్ (పల్లయ్య) డాక్టర్ చక్రవర్తి, పిల్ల గోళ్ల శ్రీను, కొండపల్లి రామారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల హృదయాల్లో వైఎస్సార్ ఎప్పటికీ పదిలం

ప్రజాభూమి, కామవరపుకోట



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్ రెడ్డి 76వ జయంతోత్సవాలు మంగళవారం కామవరపుకోటలో ఘనంగా నిర్వహించారు. మండల వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తూరు ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు భారీ కేక్ కట్ చేసి ఆయన స్మృతులను పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్, పెట్రోల్ బంక్, కొత్తపేటలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్సార్ పాలనలో .. ఆయన అమలు చేసిన పథకాలతో ఇప్పటికీ ఆయన పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కడిమి రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు సాయిన కనకరాజు, ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు, మిడతా రమేష్, మెడంకి చిన్న, కన్న, వార్డు మెంబర్లు వెలగలేటి ప్రశాంతి, బండారు ప్రసాద్, ఆకుల అప్పారావు, యర్రా ఆదినారాయణ, కంచర్ల రాంబాబు, ఘంటా భాస్కరరావుతో పాటు సుబ్బు, దావులూరి వెంకటరమణ, తుమ్మలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆశాజ్యోతి రాజశేఖర్ రెడ్డి

## నియోజవర్గ వైఎస్ఆర్సిపి కన్వీనర్ కంభం విజయ రాజు


ప్రజాభూమి, కామవరపుకోట



ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఆశాజ్యోతి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా నూతనంగా ఎన్నికైన కామవరపుకోట మండల అధ్యక్షులు గౌరవనీయులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గౌరవనీయులు కంభం విజయరాజు డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. తనంతరం వైఎస్ఆర్ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ప్రజలకు చేసినటువంటి అనేక సంక్షేమ పథకాలు గూర్చి వివరిస్తూ రైతు దినోత్సవం సందర్భంగా వైయస్సార్ రైతులకు ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ , ఆరోగ్యశ్రీ , ఫీజు రీయంబర్స్మెంట్, 104, జలయజ్ఞం పోలవరం ప్రాజెక్టు గురించి, వివరించినారు. వారితోపాటు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా వైఎస్ఆర్సిపి పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# కె ఆర్ ఆర్ స్కూల్ బస్సు గుద్ది వ్యక్తి మృతి

ప్రజా భూమి, కామవరపుకోట



కె ఆర్ ఆర్ బ్రేక్ మైండ్ స్కూల్ ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందినట్లు తడికలపూడి ఎస్సై చెన్నారావు చెప్పారు. ఆయన కథనం ప్రకారంకామవరపుకోట మండలం తడికలపూడి శ్రీనివాస వే బ్రిడ్జి దగ్గర కే ఆర్ ఆర్ స్కూల్ బస్సు ఢీకొని తీవ్ర గాయాలు అవడంతో సంఘటన స్థలంలోని మృతి చెందినట్లు చెప్పారు. మృతుడు గండిగూడెం గ్రామ నివాసి గండికోట నవీన్ (40) గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చామని చెప్పారు. మృతి చెందిన వ్యక్తికి పంచనమ్మ నిర్వహించి, ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఘటన పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

# సన్న చిన్న కారు రైతులు వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలి

## టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు సోమ సుందరం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



సన్నాచిన్న కారు రైతులు వాణిజ్య పంటల పైన దిష్టి పెట్టాలని టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు ఉండవెల్లి సోమ సుందరం అన్నారు. పాములు వారి గూడెంలో నాలుగున్నర ఎకరాల భూమిలో పామాయిల్ మొక్కలను నాటారు. రైతులు ఆధునిక పద్ధతులు సేద్యం చేసి పాల సాయం పొందాలని ఆయన కోరారు. ఎనర్జీసీ ఆధ్వర్యంలో 450 పామాయిల్ మొక్కలను రైతులకు అందజేసి, నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూపా వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు 9 ఏళ్ల వెంకటరత్నం, 9 ఏళ్ల సూర్యచంద్రరావు, పిన్నమనేని శ్రీనివాసరావు, ఎంద్రపాటి రామచంద్ర రావు,ఎన్ఆర్జిసి ఏపీవో జాన్ వెలిసిలి, టెక్నికల్ అసిస్టెంట్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్, ఎన్ ఆర్ జి సి కార్మికులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందుల ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం వైఎస్ఆర్సిపి చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల గురించి వారు పడే కష్టాల గురించి మాజీ ముఖ్యమంత్రి కి ఆయన వివరించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని సింహాద్రిపురంలో సేవ కార్యక్రమాలు చేసినట్టు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆయనతోపాటు ఎంపీ అవినాష్ రెడ్డి ఉన్నారు.

# వరదలపై అప్రమత్తంగా వ్యవహరించాలి: అధికారులకు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సూచన.

ప్రజాభూమి ,వేలేరుపాడు





రానున్న గోదావరి వరదల సమయంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సూచించారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వరదలపై ముందస్తు ప్రణాళిక సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, వరద ముంపుకు గురయ్యే గ్రామాలలో ప్రజలకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ముందస్తుగానే తరలింపులు చేపట్టాలని, తరలించిన వారికి పునరావాసాలలో నిత్యవసర వస్తువులు, బియ్యం అందించాల్సిన అవసరం అధికార యంత్రాంగంపై ఉందన్నారు. అందుకుగాను ముందుగానే నిత్యవసర వస్తువులను నిల్వ చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ముంపు కు గురయ్యే గ్రామాల ప్రజలను, చల్లవారిగూడెంలోని పునరావాస కాలనీలకు తరలించాల్సిందిగా ఆదేశించారు. పునరావాస కాలనీలో వసతులు లేవని ముఖ్యంగా విద్యుత్తు, మంచినీరు ,బాత్రూములు వంటి సౌకర్యాల కొరత ఉందని తెలుసుకున్న కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన ఆ సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు పునరావాస కాలనీలో ఉంచడం జరుగుతుందని, మిగిలిన వారిని సురక్షిత ప్రాంతాల్లో ని ప్రభుత్వ భవనాలలో ఉంచటంతో పాటు , వారికి అవసరం అగు ఏర్పాట్లను సమకూర్చగలమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన నాయకులంతా కలెక్టర్ ను కలిసి స్థానికంగా నిర్వాసిత ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. గోదావరి వరదలకు ముందుగా మునిగిపోయే గ్రామాలను 45 కాంటూరు పేరుతో పరిహారాలు అందించలేదని తెలిపారు. ఈ విధంగా పాతపూచిరాల, మద్దిగట్ల, శుద్ధగుంపు, చాగరపల్లి ,ఎర్ర బోరు తదితర గ్రామాలు ముందుగానే వరద ముంపుకు గురవుతాయని వారందరినీ 45 కాంటూరు పేరుతో ఏ విధమైన పరిహారాలను అందించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై వరదల అనంతరం సర్వే నిర్వహించి వారికి కూడా త్వరితగతిన ప్యాకేజీలు వర్తింపజేసి తరలింపులు చేపట్టనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెసి దాత్రి రెడ్డి, ఆర్డీవో రమణమ్మ, తాసిల్దార్ డి వి సత్యనారాయణ, ఎండిఓ శ్రీహరి, ఎస్సై నవీన్ కుమార్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, నాయకులు అమరవరపు అశోక్, ఎండి మునీర్, భాడిశ రాము, కొమ్మన వెంకటేశ్వర్లు, కారం దారయ్య, దుర్గారావు, ధర్మల రమేష్ తదితరులంతా పాల్గొన్నారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాడు

## పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాడని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు జీలుగుమిల్లి మండలం, పి అంకంపాలెం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా జీలుగుమిల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పాల్గొన్నారు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు నమ్మి ఓటేసినందుకు ప్రజలను మోసం చేశారని , ఏ వాగ్దానాలు అయితే ప్రజలకు చెప్పారో ఆ వాగ్దానాలు నిర్వహించలేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ లో ఉన్న (క్యూ ఆర్ ) కోడ్ ని మీ మొబైల్ లో ఉన్న గూగుల్ ఆధారంగా స్కాన్ చేస్తే చంద్రబాబు 56 అబద్ధపు వాగ్దానాలు 6 గ్యారంటీలు. సమాచారం ఆధారంగా వీడియో ఆధారంగా కనబరుస్తాయని అన్నారు. అవి గ్రామస్థాయిలో ఉన్న ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చంద ప్రసాద్ , బుట్టాయిగూడెం మండల ప్రెసిడెంట్ అల్లూరి రత్నాజీ , జిల్లా కార్యదర్శి బోద శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ప్రెసిడెంట్ బూరుగు ప్రేమ్ కుమార్ , మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నూరు శాతం అడ్మిషన్స్ జరగాలి.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన మౌలిక వసతులను కల్పించాం

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం ప్రజా భూమి



మంగళవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో తల్లికి వందనం కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, రెసిడెన్షియల్ పాఠశాలలు, పోస్టల్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం కార్యక్రమం అమలు చేస్తున్నారని, ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 10వ తేదీన రెండో విడత తల్లికి వందనం సొమ్మును విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేయనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థులుకు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు వారి తల్లుల బ్యాంకు ఖాతాలకు జమ అవుతాయన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదివే ఎస్సీ విద్యార్థులు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతా ప్రారంభించి బ్యాంకు ఖాతాను ఆధార్ లింక్ చేసుకునే విధంగా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నూరు శాతం అడ్మిషన్స్ జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.వి.ఎస్.బి రామాంజనేయరాజు, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన అధికారి జి.ప్రభాకర్ రావు, తణుకు, భీమవరం, నరసాపురం ఎ.ఎస్.డబ్ల్యూ.ఓలు, పోస్టల్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొలాల్లో పండ్లతోటల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం: ప్రజా భూమి




మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సన్న, చిన్నకారు రైతుల ఆర్థిక అభివృద్ధికి రైతుల పొలాల్లో పండ్లతోటల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. మంగళవారం పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామపంచాయతీలో కలిదిండి సూర్యనారాయణ రాజు వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కలను నాటి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులు ఆదాయ ఆర్జనతో పాటు, ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అటవీ ప్రాంతాన్ని పెంపొందించడం, పండ్ల తోటలు పెంపకం ద్వారా సన్న చిన్నకారు రైతులకు ఆదాయాన్ని సమకూర్చాలనే ఆలోచనతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ పనులు లేని కాలంలో ఉపాధి హామీ కూలీలకు కూడా పని కల్పించడంలో పండ్ల తోటలు పెంపకం ఎంతో దోహదపడుతుందన్నారు. 25 సెంట్లు నుండి ఐదు ఎకరాల భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు ఈ పథకానికి అర్హులని, మూడు సంవత్సరాల పాటు తోటల పెంపకంను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప ర్య వే క్షి ం చ డ ం జరుగుతుందని తెలిపారు. మామిడి, నిమ్మ, జామ, తైవాన్ జామ, సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, డ్రాగన్, ఆయిల్ ఫామ్, కోకో, గులాబీ, మల్లె, మునగ పంటల పెంపకానికి ఆసక్తి కలిగిన రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను నాటి మూడు సంవత్సరాల పాటు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని సన్న, చిన్న కారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, ఏపీడి పి.సుజాత, గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు, తహసిల్దార్ ఎన్.విజయలక్ష్మి, ఎంపీడీవో రెడ్డియ్య, హౌసింగ్ ఏ.ఇ వెంకటేశ్వరరావు, డ్వామా సిబ్బంది, గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయతి వేడుకలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





ఆర్ టి ఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు రేఖపల్లిలోనీ వైఎస్ఆర్ విగ్రహం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. వై ఎస్ ఆర్ జయంతి సందర్భంగా మహిళా ప్రజా ప్రతినిధులు రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, రాజుపేట సర్పంచ్ వడ్డాణపు శారదా, వడ్డీగూడెం సర్పంచ్ సోడి నర్సమ్మా చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి, చిక్కాల బాలకృష్ణ (బాలు )సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్ మన మధ్య లేకపోయినా ఆయన ముఖ్యమంత్రి గా వున్నపుడు పేద, బడుగు బలహీన వరఘాల వారికీ ఎన్నో పథకాలు పెట్టి బడుగు బలహీన వర్గల ప్రజలకు మేలు చేసారని, ఆరోగ్యశ్రీ, ఫీజు రియాంబర్ మెంట్, పోడు భూములకు పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఎన్నో పథకాలు పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారాని, ఆయన అకాల మరణం అనంతరం ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వైస్సార్సీపీ పార్టీ పెట్టి, తక్కువ కాలం లోనే అధికారం లోకి వచ్చి తండ్రిని మించి పరిపాలన అందించ్చారాని అన్నారు. కొన్ని కారణాల చేత ఈ రోజు మనం అధికారం లో లేకపోవచ్చు కానీ ఈ రోజు అధికారం లో వున్నా కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసింది గోరంతా అయితే వాళ్ళ నాయకులు చెప్పేది కొండంత అని వరన్నారు, అనంతరం రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల కు వెళ్లి రోగులకు రొట్టెలు, అరటిపండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు చినమ్మట్టపల్లి సర్పంచ్ పిట్టరామారావు, మండల కమిటి నాయకులు ముత్యాల గౌతమ్, వడ్డాణపు చిన రాజారావు, కోటం జయరాజు, రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము, రేఖపల్లి మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరావు, రెడ్డిమల్ల శ్రీనివాస్, మామిడి బాలాజీ, చీమల కాంతారావు, మాచర్ల వెంగలరవు, మోడెమ్ నరేష్, వార్డు మెంబర్లు గూటల నవీన్, గూటల ఫణి, కొల్లుబోయన కన్నం రాజులు, బేతి తిరుపతయ్య, ఎస్సి కాలనీ యాత్ సభ్యులు శ్రీరామగిరి, రాజుపేట, చింతరేవుపల్లి, విఆర్ పురం, వడ్డీగూడెం, రేఖపల్లి, గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటాలి

## -ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజాభూమి గండేపల్లి.



పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ సంయుక్తంగా నిర్వహించిన పండ్ల మొక్క లు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మొక్కలు నాటే మంచి కార్యక్రమం ఎనర్జీఎస్ చేపట్టడం వల్ల ఇక్కడకు వచ్చే రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, మంచి ఆక్సిజన్ అందుతుందని, వారి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు,మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు,జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, శీలామంతుల వీరబాబు, కందుల కొండయ్య చౌదరి, కంటే సురేంద్ర, తెలగ రెడ్డి భద్ర రావు, దాపర్తి సీతారామయ్య, బొండా శ్రీను బాబు,డాక్టర్ ప్రణీత్,ఎంపిడిఓ కర్రిచంద్రరావు,కార్యదర్శి తరంగిణి, ఏపీవో కృష్ణంరాజు, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత స్థాయిలో టాపర్స్ గా ఆదిత్య విద్యార్థులు

ప్రజా భూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఎన్ పిటిఇఎల్ పరీక్షల్లో విశేష ప్రతిభను చూపడంతో 'ఎ' గ్రేడ్ సాధించిందని యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎన్పిటిఇఎల్ నిర్వహించిన ఆన్లైన్ కోర్సులలో విద్యార్థులు చూపించిన ప్రతిభ ఆధారంగా ఆదిత్య యూనివర్సిటీ కి అఖిల భారత స్థాయిలో 'ఎ' గ్రేడ్, 7200 కాలేజీ లలో 189 వ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. ఎన్ పిటిఇఎల్ లోకల్ చాప్టర్ కోఆర్డినేటర్ మరియు చీఫ్ లైబ్రరియన్ కె అశోక్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో 17 మంది ఆదిత్య విద్యార్థులు టాపర్స్ గా నిలిచారు అని,టాపర్స్ కి దేశంలోని వివిధ ఐఐటి లలో ఇంటర్న్షిప్ చేసే అవకాశం ఉంటుందని తెలియజేశారు.వీరికి ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి,విభాగాధిపతులు ఆనందం వ్యక్తం చేస్తూ విజేతలైన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# పి.నాయికంపల్లి లో పొలం పిలుస్తోంది

ప్రజా భూమి.గండేపల్లి.



గండేపల్లి మండలం పి నాయికంపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం ఈనెల 18వ తారీఖున వేయడం జరుగుతుంది అని తెలియజేసారు. పొలం గట్లపై కంది వేసుకోవడానికి రైతులకు ఉచితంగా కంది విత్తనాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మూడవదిగా ఎవరైతే కౌలుకి వ్యవసాయం చేస్తున్నారో వారందరూ తప్పనిసరిగా కౌలు గుర్తింపు కార్డు గ్రామ రెవెన్యూ అధికారులు గానీ గ్రామ వ్యవసాయ సహాయకులు గాని కలిసి కౌలు గుర్తింపు కార్డు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ క్రాప్ ఇన్సూరెన్స్ కట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం నాయకంపల్లి గ్రామంలో ఉన్న వరి నారు పొలాన్ని పరిశీలించి సలహాలు సూచనలు రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో పి మౌళి, బీ జాన్ క్రిస్టోఫర్, జి శివ, పి చందు మరియు గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నెహ్రూ

ప్రజా భూమి గండేపల్లి



గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆసుపత్రికి వెళ్లే రోడ్డుకు జాతీయ రహదారి నుండి ఆరోగ్య కేంద్రం వరకు 60 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా జెడ్ రాగం పేటలో నిర్మించడం జరిగిందన్నారు. జాతీయ రహదారి నుండి ఆసుపత్రికి వెళ్లే రోడ్డు యుద్ధ ప్రాతిపదికిన 60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ నిర్మాణం పలు జరుగుతున్నాయని ఎక్కడ రాజీ పడకుండా పూర్తి నాణ్యతతో రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించామని అన్నారు.

# నేడు జరగబోయే సార్వత్రిక సమ్మెకు : ఏ పి ఆర్ సి ఎస్ మద్దతు

## ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజా భూమి జగ్గంపేట

కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ చట్టాలను నిరసిస్తూ దేశవ్యాప్త కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెకు : ఏ పి ఆర్ సి ఎస్ మద్దతు తెలుపుతుందని ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు.

జగ్గంపేట మండలం రంగవల్లి నగర్లో రైతు కూలీలతో సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరించాడని కార్పొరేట్ అనుకూల విధానాలను తీసుకొచ్చాడని తెలిపారు. బహుళ జాతి సంస్థలకు ఊడిగం చేసే మోడీ విధానాలను ప్రతీ కార్మికుడు వ్యతిరేకించాలని పేర్కొన్నారు. అనేక త్యాగాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మోడీ,చంద్రబాబు కూటమి ప్రభుత్వాలు 10 గంటలకు మార్చాయని ఇది కార్మికుల శ్రమను కార్పొరేట్కు దోచిపెట్టడమేనని ఎద్దేవా చేశారు. కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. వెంటనే పని గంటల పెంపును ఉపసమరించుకోవాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ కంపెనీల ప్రయోనాల కోసమే ఆపరేషన్ కగార్ చేపట్టారని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు.తక్షణమే కగార్ నిలిపి వేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. జూలై 9 వ తేది రేపు జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని రైతులు,రైతు కూలీలు సమ్మెలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్, : ఏ ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షుడు కుంచే అంజిబాబు, పి డి ఎస్ యూ వి (వి) రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, : ఏ పి ఆర్ సి ఎస్నాయకులు కె.రామలింగేశ్వరావు,డాన్ శ్రీను,అర్జున్, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలి

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఒక మహిళా ఎమ్మెల్యేని వ్యక్తిగతంగా కించపరుస్తూ మాట్లాడడం అత్యంత బాధాకరం. వైసిపి పార్టీ అరాచక వాదానికి, వారి సైకో మనస్తత్వానికి ఆ పార్టీ నాయకుల మాటలు, ప్రవర్తనే నిదర్శనం... ప్రజలు వారిని ఘోరంగా ఓడించిన వారి ఆలోచనలో గాని, వారి ప్రవర్తనలో గాని, వారి మాటల్లో గాని మార్పు రాకపోవడం చాలా దారుణం.. మా సహచర ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై , వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు చాలా అనైతికం గా ఉన్నాయి.. చట్టసభల్లో పనిచేసిన వ్యక్తులు మాట్లాడే మాటలుగా అవి కనిపించలేదు వారు మాట్లాడిన మాటలు మొత్తం స్త్రీ జాతినే అవమానించినట్లుగా భావించవలసి వస్తుంది.. వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నుండి సామాన్య కార్యకర్త వరకు అనైతికంగా ప్రవర్తిస్తూ ఉంటే , అసభ్యకరంగా మాట్లాడుతూ ఉంటే సభ్య సమాజానికి వారిచ్చే సందేశం ఏంటో అర్థం కావడం లేదు.. విలువలు లేని రాజకీయం చేయడం కేవలం ఈ దేశంలో ఒక వైఎస్సార్సీపి పార్టీకే చెందింది.. అశాంతి, అల్లర్లు సృష్టించడం ద్వారానే ప్రజాస్వామ్యంలో మనుగడ కొనసాగించాలనీ అనుకుంటే అది అసాధ్యం.. ప్రజాస్వామ్య విలువలు తెలియని వ్యక్తులకు చట్టసభల్లో ప్రజలు స్థానం ఇవ్వకూడదు. ఇలాంటి వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా ఏమాత్రం ప్రజల అంగీకరించ కూడదు.. మా సహోదరి ప్రశాంతి రెడ్డి ఒక ఎమ్మెల్యేగా రాజకీయ పాలసీల మీద మాట్లాడితే, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆమెను వ్యక్తిగతంగా కించపరుస్తూ, అసభ్యకర పదజాలం వినియోగించడం ను. ఒక మహిళ ఎమ్మెల్యేగా తీవ్రంగా ఖండిస్తున్నాను... సాటి మహిళగా మహిళలందరికీ ఆ మాజీ. ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను.

# రాష్ట్ర ప్రభుత్వం జూలై 10న నిర్వహించే మెగా పేరెంట్స్ డే ప్రతి అధికారి తో పాటు పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా పాల్గొనాలి..

## మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాల, కళాశాల నందు ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ మీటింగ్ సంబంధించి ఏలేశ్వరం మండలంలోనీ ప్రభుత్వ, ప్రైవేయిట్ హెడ్ మాస్టర్స్, ప్రిన్సిపాల్ లకి సమీక్షను మండల ప్రజా పరిషత్ కార్యాలయం, ఏలేశ్వరం నందు మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశములో మండల ప్రత్యేకాధికారి - శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఎంపీడీఓ కె.వి. సూర్య నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఏలేశ్వరం మండలం లోని విద్యాశాఖాదికారులు-1అండ్ 2 లు జులై 10 తేది న నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగ్ లో నిర్వహించవలసిన సూచనలను, పాఠశాలలో శానిటేషన్ పై, ప్రోటోకాల్, హెల్త్ క్యాంపు, పిల్లలందరు యూనిఫారం ధరించం, భోజనం విషయములపై, పేరెంట్స్ అందరికి సమాచారం చేరవేయుట విషయములపై సూచనలను శ్రీనివాస్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ మెగా పేరెంట్స్ డే ను ప్రతి నెల 10వ తారీఖున నిర్వహించడం జరుగుతుంది కాబట్టి ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయ విద్య అభివృద్ధి కమిటీలు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు సమస్యలను పరిష్కరించే దిశగా ఈ మెగా పేరెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి 76వ జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం పట్టణంలో స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి,డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 76వ జయతి సందర్భంగా ఏలేశ్వరం పట్టణంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నగర పంచాయతీ వైసిపి అధ్యక్షులు శిడగం వేంకటేశ్వరరావు.లు,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి బదిరెడ్డి గోవింద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.మహానేతవైఎస్ఆర్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించికొన్నారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ,రైతు రుణమాఫీ,108, ఫీజు రీయింబర్స్మెంట్,రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేసిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ రాజశేఖర్రెడ్డి అని కొనియాడారు. భౌతికంగా ఆయన లేకపోయినా పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ తనయుడు,మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి కూడా సూపరిపాలన అందించారన్నారు.ఈ కార్యక్రమములో కౌన్సిలర్లు దలే కిషోర్,బదిరెడ్డి వెంకటరమణమ్మ, వాగు బలరాం,జువ్విన వీర్రాజు, సఖిరెడ్డి బుజ్జి,గొంతిరెడ్డి సతీష్, ఈపి రాము,దత్తి రాజా,శేఖర్ పలువురు మహిళలు భారీ సంఖ్యలో వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



వరదల సమయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని, నిర్వాసిత ప్రజలకు పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని, ఎమ్మెల్యే మిరియాల సిరిషాదేవి ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని ధర్మతాళ్లగూడెం, పెట్టేది, విఆర్ పురం, రేఖపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుపరిపాలన తొలిఅడుగు కరపత్రాలను అందరికీ ఇచ్చి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు అడుగడుగునా నిరాజనాలు పలుకుతూ పూల మాలలతో మహిళలు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరం వద్ద రానున్న వరదల పై అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆమె రానున్న వరదలకు అధికారులు ముందస్తు చర్యలు ఏ విధంగా తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. వరదలు ఎక్కువ అవుతున్న సమయంలో గర్భిణీలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని పశువులు ఉన్నచోట పశు వైద్య సేవ శిబిరాలు నిర్వహించాలని కరెంటు సమస్య ఉన్నది కదా దాన్ని ఎలా ఎదుర్కొంటున్నారనీ విద్యుత్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రెండు మండలాలకు కలిపి ఒక డిటిఆర్ ఏ ఉంది కదా, ఇంకో డిటిఆర్ ఎప్పుడు వస్తుందని, అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, బరకాలు పరదాలు కావాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ను కోరారు. గోదావరి వరదలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి భయాందోళనకు గురికావద్దని, అధికారులు మిమ్మల్ని ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ అప్రమత్తం చేస్తారని, పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎన్డిఏ కూటమి నాయకులు ఆచంట శ్రీనివాస్, బురకా కన్నారావు, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, ఎంపిటిసి వాళ్ల వేంకటేశ్వర రెడ్డి, బొర్రా నరేష్ కుమార్, బొర్రా నరసింహారావు, బిరక ప్రకాశరావు, మూలకాల సాయి కృష్ణ, ముత్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కత్తులగూడెంలో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం కత్తులగూడెం నందు కందవల్లి చిన్నలోవరాజు ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహారానికి పిఠాపురం వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ వంగా గీత మరియు వైసీపీ నాయకులు పూల వానలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి నాయకుడు మరల జన్మించడం అంటే సాధ్యం కాదని ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో మంచి మేలును చేసిన నాకు కూడా ఎవరైనా ఉన్నారంటే అది ఒక వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి బాబి, కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత,టౌన్ ప్రెసిడెంట్ రావుల మాధవ్,బి.సాయి,కౌన్సిలర్లు బి.దేవా, పశ్చిమల్ల అప్పలరాజు,ఎస్.లలిత,శ్యామల రావు,శివ పెదపాడు రాజేష్,యు.భూషణం ,కత్తులగూడెం కందవల్లి చిన్నలోవరాజు, సికోల్ శీను చింతల అర్జున,వజ్రపు బాబి,వీరనాగు సామెల్, దాసరి ప్రసాద్,బి.ప్రదీప్, పేట పెద్దలుపాల్గొన్నారు.

# ఎట్టకేలకు రాయుడు మిలటరీ హొటల్ సమస్య తీరింది

ప్రజాభూమి గండేపల్లి .

గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న రాయుడు మిలటరీ హొటల్ పై సమస్య గత కొన్ని రోజులుగా వివాద స్థాయికి చేరుకుంది. సాక్షాత్తు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ నమూనా ను ఈ రెస్టారెంట్లో ఏర్పాటు చేశారని, దీనివల్ల హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మంగళవారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, స్వామీజీలు హొటల్కు చేరుకొని యాజమాన్యంతో చర్చలు జరిపారు. దీంతో యాజమాన్యం వెనక్కు తగ్గి నమూనాను తీయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ చిలికి చిలికి గాలివాన అవకుండా ఈ రోజు తో సమస్య పరిష్కారం అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ నమూనాన్ని తొలగించడం సుమారు 20 రోజులు పడుతుందని, హొటల్ యాజమాన్యం వెంకటేశ్వర స్వామి నమూనాన్ని,బంగారు వాకిలి, జయ విజయాలను తొలగించేందుకు హర్షిస్తున్నాను అన్నారు.దీంతో సమస్య ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘ స్వామీజీలు, మండల నాయకులు, హొటల్ యాజమాన్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.



## న్యూఢిల్లీకి వెళ్లిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. మంగళవారం న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అక్కడ నిర్వహించే జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు అనంతపురం జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ హాజరు కానున్నారు. జూలై 9, 2025న న్యూ ఢిల్లీనందు జరిగే జాతీయ డిఎంఎఫ్ (డి ఎం ఎస్) వర్క్‌షాప్ నకు హాజరు కానున్నారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొనేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం (గనులు) శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ డి.కె., అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.లకు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు హాజరయ్యేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

## అందరికీ ఆదర్శప్రాయుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ లేపాక్షి వైకాపా మండల కన్వీనర్ నిసార్ అహమ్మద్.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన వైయస్సార్ జన్మదిన వేడుకల్లో వైస్ ఎంపీపీ అంజన రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి గజ మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. వారు మాట్లాడుతూ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో పలు తాగునీటి, సాగునీటి కోసం ప్రాజెక్టుల నిర్మాణానికి నిరంతర కృషి చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణు రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్ రెడ్డి, చలపతి, మల్లన్న, ఈడిగ శ్రీనివాసులు, శ్యాం ప్రసాద్ రెడ్డి లతోపాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం హిందూపురంలో జరిగే కార్యక్రమానికి తరలి వెళ్లారు.

## జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి పై ట్రాలింగ్స్ ప్రజాస్వామ్యానికి విరుద్ధం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ రెడ్డిపై ఇటీవల వివిధ సోషల్ మీడియాలలో జరుగుతున్న అనవసరమైన, దురుద్దేశపూరితమైనవిగా హిందూపురం బార్ అసోసియేషన్ ఖండించింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరువప్ప, పివి రామచంద్రప్ప తదితరులు పత్రికా ప్రకటన విడుదల చేశారు. జస్టిస్ శ్రీనివాస్ రెడ్డి పై సోషల్ మీడియా ట్రోలింగ్స్ పరువు నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన న్యాయవ్యవస్థ, సమగ్రతను దెబ్బతీసే ఇటువంటి ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. న్యాయమూర్తులు తమ రాజ్యాంగ విధులను అత్యంత బాధ్యత, నిష్పాక్షికత, అంకితభావంతో నిర్వర్తిస్తారని, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై జరిగే ఏవైనా వ్యక్తిగత దాడులు కోర్టు ఘనతను దెబ్బతీయడమే కాకుండా, న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ సభ్యులపై తప్పుడు, అగౌరవకరమైన, అవమానకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసే వారిపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం లేపాక్షి మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి సహకారంతో లైఫ్ వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. హిందూపురం పట్టణంలోని డిబి కాలనీలో ఉన్న బాలికా సదనంలో పేద విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లో స్కెచ్ పెన్నులు అందజేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మింటూ, శ్యాంబాబు, వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, శేషు, ,మంజు, రామ్, చందన్, సౌరవ్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## సిరి వరంలో వర్షం కోసం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు.

ప్రజా భూమి, లేపాక్షి:





మండల పరిధిలోని సిరివరం గ్రామంలో గ్రామ దేవతలు సత్యమ్మ, మారెమ్మ లకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం సిరివరం యువజన సంఘం ఆధ్వర్యంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివార్లకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. కుంకుమార్చన చేశారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం సిరి వరం యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అప్పు అడిగినందుకు హత్య చేసిన నిందితుడు అరెస్ట్ డి.ఎస్.పి హేమంత్ కుమార్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని గీతా నగర్ కు చెందిన రమాదేవి వద్ద పదివేల రూపాయలను ఇదే పట్టణానికి చెందిన యలమల రాజశేఖర్ (చాకలి శేఖర్) అప్పు తీసుకున్నాడు. అవమానంగా భావించిన రాజశేఖర్,రమాదేవిని నిర్దాక్షిణ్యంగా హత్య చేసే ప్రయత్నం చేశాడు. చివరకు చికిత్స పొందుతూ రమాదేవి మృతి చెందింది. ఈ సందర్భంగా డిఎస్పి హేమంత్ కుమార్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రెండు సంవత్సరాల క్రితం రాజశేఖర్ అప్పు తీసుకోవడంతో రమాదేవి పదేపదే అప్పు విషయాన్ని అడిగినా కూడా ఇవ్వలేదు అని, ఇందులో భాగంగా జూన్ 29వ తేదీన సాయంత్రం ముద్దాయి రాజశేఖర్ అవమానంగా భావించి,రమాదేవి ఇంటిలోకి వెళ్లి, డబ్బు అడుగుతావా అని తెలుపుతూ చెంపలకు కొట్టి, అరవకుండా నోరు మూసి పెట్టి రెండు చేతులతో క్రిందకు దోబ్బగా రమాదేవి కింద పడిపోగానే, అక్కడే ఉన్న టెంకాయ తాడు తీసుకొని రమాదేవి గొంతుకు గట్టిగా తాడుతో బిగించడం జరిగిందన్నారు. తదుపరి రాజశేఖర్ పరారీ కాగా రమాదేవి ప్రాణాలతో బయటపడి ఆ రోజే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది,మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల నాలుగవ తేదీన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందింది అని తెలిపారు. అనంతరం ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం సిఐ నాగేంద్రప్రసాద్,సిబ్బంది శివకుమార్, నాగాంజనేయులు ,రాజప్ప ,షాకీర్, బయన్న,సుధీర్ కుమార్,రాజన్న సహాయముతో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసు ను త్వరితగతంగా ఛేదించడంతో డిఎస్పి సిఐను, సిబ్బందిని అభినందించారు.

## మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

- ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తల్లిదండ్రులకు ఆహ్వానం అందించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 (మెగా పిటిఎం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 (మెగా పేటీఎం 2.0) కార్యక్రమం నిర్వహణపై డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడ్ ఖుష్బూ కొఠారి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యుఈ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 10వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో కూడా ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని తల్లిదండ్రులకు ఆహ్వానం అందజేయాలని, ఆహ్వానాల అందజేతను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంఈఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు యాదృచ్ఛికంగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఆహ్వానాలు అందాయా, లేదా? అనేది తెలుసుకోవాలని, అందకపోతే ఆ విషయం ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు తెలియజేయాలని, వారు అందరికీ ఆహ్వానాలు అందించేలా మానిటర్ చేయాలని తెలిపారు. అన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు మొక్కలు వెళ్లాయా, లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అన్ని ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఖచ్చితంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకోసం అవసరమైన బడ్జెట్ ను ఆయా పాఠశాలలకు అందించాలన్నారు. అధికారులంతా ఆచరణాత్మకంగా పనిచేసి మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం..!

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంతకల్లు పట్టణంలోని 23వ వార్డులో ఎమ్మెల్యే పర్యటించారు. ఈసందర్భంగా వార్డులోని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. అలాగే కూటమి ప్రభుత్వ ఏడాది పరిపాలనపై ప్రజల నుంచి వారి అభిప్రాయాలు స్వీకరించారు. అక్కడి ప్రజలను స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఇప్పటికే నిరుద్యోగుల కోసం డీఎస్సీ విడుదల చేశామని, అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, తల్లికి వందనం పథకం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సీఎం చంద్రబాబు ప్రారంభించబోతున్నారని, అతి త్వరలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కూడా అందజేస్తామని చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు మూడు విడతల్లో రూ.20 వేలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్లు పట్టణ టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి. ఎస్.కృష్ణారెడ్డి, 23వ వార్డు టిడిపి ఇన్చార్జి శ్రీనివాసులు, కె.వి వినోద్ కుమార్, మార్క్ఫెడ్ స్టేట్ డైరెక్టర్ కె.సి. హరి, యాదవ ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, టిడిపి పట్టణ,మండల అధ్యక్షులు గుణశేఖర్, రామన్న చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఫైజుల్లా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు బండారు ఆనంద్, గుమ్మనూరు వెంకటేశులు, సప్లయర్ హనుమంతు, మాజీ కౌన్సిలర్ అంజి, పెంచల పాడు వెంకటేశులు, గుంతకల్లు పట్టణ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'బాబు షూరిటి - మోసం గ్యారెంటీ' క్యూ.ఆర్. కోడ్ ఆవిష్కరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ -6 పథకాలు ఏ ఒక్కటీ అమలు చేయని తీరుకు నిరసనగా వైకాపా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం 'బాబు షూరిటీ - మోసం గ్యారంటీ' గ్రూప్ అందించిన క్యూ ఆర్ కోడ్ ను నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆవిష్కరించారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దీపికా తో పాటు హిందూపురం పార్లమెంట్ పార్టీ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లిగత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అతి దారుణంగా రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని, విస్మరించి కేవలం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని తెలిపారు. హిందూపురంలో కూడా ఇక్కడ స్థానికంగా ఉండాల్సిన ఎమ్మెల్యే ఎక్కడో ఉంటూ చుట్టపు చూపుగా వస్తున్నారని, ఆయనకు కనీసం నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ఈ కూటమి ప్రభుత్వంపై ఉందని, అని చేయని పక్షంలో ప్రజల పక్షాన, ప్రజల కోసం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం, మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే వ్యవసాయంలాభ సాటి

- 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఉరవకొండ ఏ డి ఏ సత్యనారాయణ

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:



వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ.. మేలైన యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా రైతులు వ్యవసాయంలో లాభాలను ఆర్జించ వచ్చని ఉరవకొండ వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు గుంతకల్లు మండల పరిధిలోని దంచర్ల, పాత కొత్త చెరువు గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏడిఏ సత్యనారాయణ వ్యవసాయంలో అవసరమైన సాగు మెలకువలు, సూచనలను తెలియజేశారు. ముఖ్యంగా వేరుశనగలో విత్తన శుద్ధి చేసుకోవడం గురించి వివరించారు. 40 రోజుల తర్వాత కలుపు తీసుకొని ఒక ఎకరాకు 200 కిలోల జిప్సం వేసుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఆదాయం అందించే కొత్తరకం ఆముదం ఐ సి హెచ్ -5 రకాన్ని రైతులు వేసుకోవాలని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖలో అమలవుతున్న ఈ - పంట నమోదు, అన్నదాత సుఖీభవ, డ్రోన్లతో ఆధునిక వ్యవసాయం, వాతావరణ ఆధారిత బీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వంటి పథకాల గురించి వివరించారు. జూలై నెల 15 వ తేదీ వరకు వాతావరణ ఆధారిత బీమా గడువు ఉందని రైతులు ఈ విషయాన్ని గమనించి ప్రీమియం చెల్లించాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర, దంచర్ల, పాత కొత్త చెరువు గ్రామాల వి ఏ ఏ అఖిల్ బ్రహ్మ, వీహెచ్ఏ లు గౌసియా, విజయ్ కుమార్, వీఆర్వో మల్లికార్జున, అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు నరేష్,దంచర్ల, పాత కొత్తచెరువు సచివాలయాల సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు రవీంద్ర, సుగంధర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామాంజనేయరెడ్డి, దళవాయి రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలి

ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకాన్ని వెంటనే అమలు చేయాలని, కనుమరుగు అవుతున్న చేనేత పరిశ్రమను కాపాడాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోనికేశవ నగర్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ తో పాటు జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి ఉపాధ్యక్షులు చెన్నంపల్లి శ్రీనివాసులు విజయభాస్కర్ తో కలిసి మాట్లాడుతూ, ఈనెల 10వ తేదీన సత్యసాయి జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సత్య సాయి జిల్లాలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుపుతామని, అలాగే ఎలక్షన్ల ముందర చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను ఆయన కు గుర్తు చేస్తున్నాం అని తెలిపారు. చేనేత కార్మికులకు ప్రతి సంవత్సరం 24 వేల రూపాయలు ఇస్తామని,అలాగే చేతి మగ్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, జిఎస్టిని పూర్తిగా రద్దు చేస్తామని, చేనేత కార్మికులకు రెండు సెంట్ల ఇండ్ల స్థలం తో పాటు వర్క్ సెడ్ కట్టిస్తామని కూడా ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగింది కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా కూడా చేనేత కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చ లేకపోవడం దారుణమన్నారు. 2 యూనిట్ల జీవో అమలు చేసి నాలుగు నెలలు కావస్తున్న ఆ పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదు అని,అలాగే మరమగ్గాల వల్ల చేనేత కార్మికులకు పూర్తిగా ఉపాధి లేకుండా పోయింది అని,చేనేత కార్మికులకు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వ ం ం వ ం గ్గా ల న ం అరికట్టాల్సిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అని మండిపడ్డారు. అధికారులు ఆరు నెలలకు ఒకసారి, సంవత్సరానికి ఒకసారి ధర్మవరం వచ్చి ఒకటి రెండు మగ్గాలున్న వాటిపైన మాత్రమే దాడులు చేస్తున్నారు తప్ప 5 10 కంటే ఎక్కువ మరమగ్గాలు ఉన్న వాటి జోలికి వెళ్లడం లేదు అని తెలిపారు. 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా చేనేత జోలి శాఖ మంత్రి సవితమ్మ చేనేత పరిశ్రమ గురించి కానీ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు కానీ ఎక్కడ ప్రస్తావించలేదు అని తెలిపారు.. అలాగే ధర్మవరం ఎమ్మెల్యే మంత్రి సత్య కుమార్ యాదవ్ ఇక్కడి చేనేత కార్మికుల ఓట్లతో గెలిచిన మంత్రి కూడా చేనేత పరిశ్రమ గురించి కానీ,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కానీ పట్టించుకున్న పాపాన పోలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చొరవ తీసుకొని చేనేత పరిశ్రమను కాపాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు,కేశవ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## ప్రతి పేదవాడి హృదయాల్లో నిలిచిన నేత వైఎస్ ఆర్

### బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



మహానేత, మన ప్రియతమ నాయకులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, ప్రజల ఆరాధ్య దైవం అయినటువంటి డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డి యొక్క 76వ జయంతిని పోరుమామిళ్ళలో బద్వేల్ నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి కార్యాలయము నందు ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. తదనంతరము పోరుమామిళ్లలో టౌన్ నందు గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భముగా విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైయస్ 76వ జయంతి సందర్భముగా వైయస్. రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు అర్పిస్తూ ఆయన కుమారులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి బాటలో, మన పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి సారధ్యంలో పార్టీని బలోపేతం చేసుకుని భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మన ప్రియత నాయకులు వైయస్. జగన్ మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్య మంత్రిగా గెలిపించుకుని తద్వారా రాజన్న రాజ్యం – జగనన్న పాలన స్థాపించుకోవాలని విశ్వనాథ రెడ్డి కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల పట్ల వైసిపి నేతల తీరు బాధాకరం

### : టిడిపి నాయకులు కొత్తపల్లి స్వామి రంగారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



వైసిపి నేతలు మహిళల పట్ల ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరమని టిడిపి నాయకులు కొత్తపల్లి స్వామి రంగారెడ్డి విచారణ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే శాసనసభలో ప్రభుత్వానికి విన్నపించాల్సిన వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లేందుకు మోహం చాటేస్తున్నారు. శాసనాలు చేసే ప్రజాప్రతినిదులపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ పబ్బం కడుపుకోవడం ఏమాత్రం సమంజసంగా ఉందని స్వామిరంగారెడ్డి మీడియాతో పేర్కొన్నారు. మహిళా శాసనసభ్యురాలు ప్రశాంత్ రెడ్డి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన తీరు అభ్యంతరకరం అన్నారు.ఒక మహిళా ఎమ్మెల్యేను కించపరుస్తూ మాట్లాడినందుకు ప్రసన్న కుమార్ రెడ్డిని వెనుకేసుకొస్తున్నట్లు మాజీ మంత్రులు మాట్లాడటం చూస్తే మహిళల పట్ల వైసిపి స్టేటస్ ఏంటో అర్థం కావడం లేదన్నారు. పార్టీ ఏదైనా మహిళలను గౌరవించే సాంప్రదాయం విస్మరించరాదని విజ్ఞప్తి చేశారు.

## వైయస్ 76వ జయంతి సందర్బంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

### వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు డి వి శశికాంత్ రెడ్డి

ప్రజా భూమి తొండూరు



సంక్షేమ రారాజు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా బతికి ఉన్న మహోన్నతమైన వ్యక్తి మన దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్బంగా ఊడవగండ్ల గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమ ఆదేశాల ప్రకారం తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరం అయినంటువంటి నోట్ బుక్స్, పలక, పెన్నులు, పెన్సిల్ వారికి పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కడప జిల్లా వైస్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ డి వి శశికాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా డి వి శశికాంత్ రెడ్డి మాట్లాడుతు ఈ రోజు డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్బంగా ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్, పలక, పెన్నులు, పెన్సిల్ మరియు వారికి అవసరం అయినటువంటి వస్తువులను పంపిణి చేయడానికి ముఖ్య అతిధులుగా నన్ను ఆహ్వానించినటువం ఊడవగండ్ల గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమ కి, పాఠశాల ఉపాధ్యాలకు గ్రామ పెద్దలకు ధన్యవాదములు తెలియజేసారు. ఊడవగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ఏ దైనా అవసరం వస్తే నాకు తెలియజేస్తే ఆ గ్రామ సర్పంచ్ ప్రతిమ దృష్టికి తీసుకెళ్లి పని చెయ్యడానికి నేను ముందు ఉంటానని తెలియజేసారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా అంబకపల్లె బాబు రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల (లింగాల)



లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ ఆశ్రమంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను మంగళవారం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ అంబకపల్లి బాబు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ,నివాళులర్పించారు . అనంతరం వృద్ధులకు దుస్తులు పంపిణీ అంతకుముందుగా వృద్ధులతో కేక్ కట్ చేయించి పంపిణీ చేశారు. అలాగే లింగాల గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ కన్వీనర్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి మండల నాయ కులు ,గ్రామ నాయకులు పూలమాల వేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లోమండల ఎంపీపీ రమాదేవి ,లింగాల మండలం లో అన్ని గ్రామాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,లింగాల గ్రామ నాయకులు, కార్యకర్త లు,వైయస్సార్అభిమానులు పాల్గొన్నారు.

## వృద్ధులకు 10 బియ్యం మూటలువితరణ

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)




దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని వైయస్సార్సీపి చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో 10 బియ్యం మూటలు వితరణగా వృద్ధులకు అందజేశారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కేకును వైకాపా నాయకు లు శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మనందరెడ్డి, హైటెక్ రవి, వైకాపా నాయకులు కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశే ఖర్ రెడ్డి అన్నారు. ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో ఇంకా నిలిచిపోయి ఉన్నాయన్నారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ఆయన్ని దేవుడిలా పూజిస్తు న్నారన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రిమెంబర్స్ మెంట్, 108, 104, రైతులకు రుణమాఫీ, ఉచిత కరెంటు పథకాలతో ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయా రన్నారు. అలాంటి మహనీయుని ఎన్నటికీ ఎవరు మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షలాది జీవితాలలో వెలుగులు నింపిన మహానేత 76 వ జయంతి వేడుకలు

### రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

### జయంతికేక్ కట్ చేసిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను పులివెందులలో వైకాపా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్లు చిన్నప్ప, రసూల్ లు హాజరై వైయస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం టేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ లక్షలాది జీవితాలలో వెలుగు నింపిన మహానే త వైయస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. మూడు సంవత్సరాలు పీసీసీ ప్రెసిడెంట్ గా, ఆరుసార్లు ఎమ్మెల్యేగా,



నాలుగుసార్లు ఎంపీగా, మూడుసార్లు మంత్రిగా, ఆయన బాధ్యతలు చేపట్టారన్నారు. పోటీ చేసిన ఏ ఒక్క ఎన్నికల్లో కూడా ఓడిపోయిన సంఘటనలు లేవన్నారు. రెండుసార్లు ముఖ్యమంత్రి గా చేసే ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేర్చిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఫీజురిమెంబర్ మెంట్, 108, 104, రైతు రుణమాఫీలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ అంబకపల్లి నారాయణస్వామి, కౌన్సిలర్లు కోడి రమణ, ఖాదర్, లక్ష్మీ భార్గవి, పురుషోత్తం, కో ఆప్షన్ నెంబర్ దాసర్ చంద్రమౌళి, కోళ్ల భాస్కర్, సోపాల వీర, రాజేష్, కనక, బాల అశ్వర్ధరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, జస్వంత్ రెడ్డి, అర్జున్ రెడ్డి, చెన్నకేశవులు, వెంకటపతి, చలపతి, వీరారెడ్డి, యనమల కిట్ట, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తోపుడుబండ్ల వ్యాపారస్తులకు స్వీట్ల పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల

ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయం తి ని పురస్కరించుకొని మాజీ చైర్మన్ రసూల్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, ల ఆధ్వర్యంలో తోపుడుబండ్ల వ్యాపారస్తులకు మంగళవారం స్వీట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఇరు రాష్ట్రా లకు ఎనలేని సేవలు చేశారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ప్రాంతానికి కృష్ణా జలాలు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పులివెందుల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు వెచ్చించారన్నారు. పులివెందుల ప్రాంతంలో జేఎన్టీయూ, పశు పశోదన కేంద్రం, శిల్పా రామం, త్రిబుల్ ఐటీ, రింగ్ రోడ్లు, నాక్ బిల్డింగ్ , వంద పడకల ఆసుపత్రి ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను పులివెందులకు తీసుకొచ్చారన్నారు.



ఉపాధి అవకాశాల కోసం గోవిందరాజ టెక్స్టైల్స్, ఎన్ఎస్ఎల్, సంయు గ్లాస్ ఇతర కంపెనీలను పులి వెందులకు తీసుకొచ్చి ఎంతోమందికి జీవితా లకు అండగా నిలిచారన్నారు. అలాంటి మహా నేత ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాక రమన్నారు. ఈ కార్యక్రమంలో, బాల అశ్వర్థ రెడ్డి, చంద్రమౌళి, సోపాల వీర, పెద్ద వీరయ్య, బాలుడు, ఫైర్ రామకృష్ణ, శేఖర్ రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుభ్రతను పాటిస్తే అంటువ్యాధులు దరిచేరవు

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)

పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండ లం పులివెందుల డివిజన్ ఏరియాలోని కోవర గుంట పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి కారి డాక్టర్ స్రవంతి, ప్రత్యూష ఆధ్వర్యంలో డిప్యూ టీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారిణి ఆర్. ప్రసన్నలత ఆధ్వర్యం లో మంగళవారం కోవరగుంటపల్లె జడ్పీ హైస్కూల్ లో విద్యార్థులకు హెల్త్ చెకప్ కార్యక్ర మాన్ని బి య మ్ ఐ ప్రకారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఎత్తు,బరువు, ఛాతి కొలతలు, రక్తపరీక్ష నందు హిమోగ్లోబిన్ శాతం పరీక్షించడం జరిగిందన్నారు. అలాగే సీజనల్ వ్యాధులపై అవగాహన, వ్యక్తిగత పరిశుభ్రత పై బ్రష్ టెక్నిక్స్, చేతుల పరిశుభ్రత పై అవగాహన



కల్పించినట్టు వర్గ తెలిపారు. శుభ్రతను పాటిస్తే అంటు వ్యాధులు రాకుండా తప్పిం చుకోవ చ్చని తె లి పా ర ు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వై జర్ ఖాదర్ బాషా, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ రమణమ్మ, ఆరోగ్య కార్యకర్త సుభాషిని, ఆశా కార్యకర్త లు భాగ్యలక్ష్మి, శ్రీలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి చెరగని ముద్ర వేసిన దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి

ప్రజా భూమి ఒంటిమిట్ట

అభివృద్ధి సంక్షేమానికి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్రవేశారని వైఎస్ఆర్సిపి రాజంపేట ఇంచార్జ్ అనిల్ కుమార్ రెడ్డి వెల్లడించారు మంగళవారం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఒంటిమిట్టలో ఘనంగా నిర్వహించారు ఒంటిమిట్ట చెరువు వద్ద వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి వైసిపి నేతలుఘనంగా నివాళు లర్పించారు అనంతరం బారి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు కూండ్ల ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని అనిల్ కుమార్ రెడ్డిప్రారంభించారు అన్నదానం నిర్వహించారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ ఉచితవిద్యుత్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల్లో నిలిచిపోయే ఒక సంక్షేమ పథకమైన అమలు చేశారని ప్రశ్నించారు వైసిపి నాయకులు ఆకే పాటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు అన్నారు ఆరోగ్యశ్రీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వంటి





పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు మాజీ జెడ్పి వైస్ చైర్మన్, ఇరగం రెడ్డిసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల పేరుతో అధికారం ఇచ్చి పింఛన్లు మినహా ఎలాంటి పథకాలు అమలు చేయలేదని విమర్శించారు సంక్షేమం అభివృద్ధి పథకాలు అమలు కావాలంటే మళ్లీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు టక్కోలు శివారెడ్డి శేషారెడ్డి ఈగ శివప్రసాద్ రెడ్డి అరవ శ్రీనివాసులు రెడ్డి లంక రామిరెడ్డి వెంకటరామిరెడ్డి వెంకట కృష్ణాసర్పంచులు లక్ష్మీనారాయణ రెడ్డి శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పార్టీకి కార్యకర్తలే సర్వస్వం అన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి

### అధైర్య పడకండి మళ్లీ మంచి రోజులు వస్తాయి

### ప్రజాదర్బారు లో మాజీ ముఖ్యమంత్రి కార్యకర్తలకు భరోసా

ప్రజాభూమి, పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన క్యాంపు కార్యాల యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను మర్చిపోయే ప్రసక్తే లేదని, పార్టీకి కార్యకర్తలే సర్వస్వమని,రాబోయే రోజులు ఇక మనవేనని మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ మీ సమస్యలను పరిష్కరిస్తానని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అంతకుముందు వేంపల్లి మండలంలోని ఇడుపుల పాయ వ్యవసాయ క్షేత్రం చేరుకొని దివంగత ముఖ్యమంత్రి జయంతి సందర్భంగా తండ్రికి జగ న్మోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన నేరుగా పులివెందుల క్యాంపు కార్యాలయానికి చేరుకొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం ఇంకా నడుపుతున్నారన్నారు. ఎన్ని బుక్కుల రాజ్యాంగం నడిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ప్రజలు ఉన్నారు అన్నారు. రాష్ట్రం లో నాయకులకు , కార్యకర్తలకు ఏం జరుగుతుందో అన్ని గమనిస్తూనే ఉన్నా అన్నారు. మళ్లీ మంచి రోజులు వస్తాయి,



అప్పుడు మనం ఏమిటో చూపి స్తామన్నారు. ప్రభుత్వం కార్యకర్తలను, నాయకుల ను ఎన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న ఎవరు జంక లేదన్నారు. ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీ కోసం పనిచేసేందుకు ఇంకా ఉత్సాహంగా ముందు కొస్తున్నారన్నారు. నాయకులకు, కార్యకర్తలకు అది ఒక జగన్ మీద ఉండే నమ్మకం అన్నారు.వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను మరచిపోయే ప్రసక్తే లేదన్నారు. అనంతరం ప్రతి ఒక్కరి సమస్యలను ఓపికగా ఆలకించి వినతుల ను స్వీకరించారు. అనంతమైన అక్కడనుండి హెలిపాడ్ చేరుకుని హెలికాప్టర్లో బెంగళూరుకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయనతో సెల్ఫీలు తీసుకునేందుకు కాబోయే సీఎం, అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, అన్ని మండలాల ఎంపీపీ లు, జడ్పీటీసీలు, సర్పంచులు వైకాపా నాయకు లు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐవిఆర్ఎస్ స్వయం సంచాలక టెలిఫోన్ వ్యవస్థపై అవగాహన

### ఎంపీడీవో సుజాత

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఐ వి ఆర్ ఎస్ స్వయం సంచాలక వ్యవస్థపై ఎంపీడీవో సుజాత ప్రజలకు అవగాహన కల్పించారుఒంటిమిట్ట గ్రామపంచాయతీ పెద్దకొత్తపల్లి గ్రామం హరిజనవాడ యందు మంగళవారం . చెత్త సేకరణలో భాగంగాటెలిఫోన్ సంచాలక వ్యవస్థపై పెద్దకొత్తపల్లి హరిజనవాడ ప్రజలకు గవర్నమెంట్ నుంచి వచ్చిన కాల్స్ సంజాయిషగా గ్రామపంచాయతీ చెత్త సేకరణచేసినట్లయితే ఒకటి నొక్కమని ప్రజలందరికీ



అవగాహన కల్పించడం ప్రజలందరూ కూడా పరిశుభ్రత పాటించాలని మీ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉ ం చ ు క ో వా ల ని తె లి య ు జే సి నా ర ు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసి ప్రతిరోజు క్లోరినేషన్ చేయవలసిందిగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పారిశుధ్య కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాభూమి


## డాక్టర్ వైఎస్సార్ కీర్తి,ప్రతిష్టలుచిరస్మరణీయం..మాజీ ఎమ్మెల్యే “అన్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం టౌన్ గడియార స్తంబం సెంటర్ మరియు జువ్వి చెట్టు సెంటర్ నందు వైఎస్ఆర్సిఎ ి జయంతి.కార్యక్రమలు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డాక్టర్ వైయస్. రాజశేఖర్ రెడ్డికి ప్రజల హృదయాల్లో ఆయన సముపార్జించిన కీర్తి,ప్రతిష్టలు ఎప్పటికీ చిరస్మరణీయంగా వుంటాయని మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా.రాంబాబు అన్నారు. డా.వైయస్సార్.జయంతి సందర్భంగా మార్కాపురం టౌన్ లోని గడియార స్తంబం సెంటర్ మరియు జువ్వి చెట్టు దగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహల వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో అన్నా రాంబాబు పాల్గొన్నారు.జువ్వి చెట్టు సెంటర్ వద్ద వైయస్సార్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందించినసుపరిపాలన,సేవలను ఆయన వివరించారు.ఆయన ఆశయాల సాధనే మన కర్తవ్యంగా వైఎస్ఆర్సిపి ప్రతి కార్యకర్తల పని చేయాలన్నారు.సామాన్యుల కోసం పోరాడడమేరాజన్న కుమనంలిసమర్పించేఘననివాళిఅన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చరణ్ బాలమురళీకృష్ణ. కౌన్సిలర్ డాక్టర్ చప్పళ్లపల్లి కనకదుర్గ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ బట్టగిరి తిరుపతిరెడ్డి. మహిళా విభాగం నేత రోస్ లిడియాన స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం భోజన కార్యక్రమాలు నిర్వహించారు

## బిజెపి రాష్ట్ర అధినేత పీవీఎన్ మాధవ్‌కి డా. ఏలూరి రామచంద్రారెడ్డిముందస్తు శుభాకాంక్షలు

ప్రజాభూమి మార్కాపురం



ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ పీవీఎన్ మాధవ్ ఈ నెల 9వ తేదీన అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఆయనకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి. ఈ మేరకు ఆయన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవ్ నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ మరింత బలోపేతం కావడమే కాక, స్వయంగా అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమి భాగస్వామ్యంగా రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలను ప్రజల వరకు తీసుకెళ్లే బాధ్యతను మాధవ్ గారు మరింత విజయవంతంగా నిర్వర్తిస్తారని తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత శక్తివంతం చేయడంలో ఆయన తగిన మార్గదర్శకత్వం అందిస్తారని పేర్కొన్నారు. విద్యార్థిదశ రాజకీయాల నుంచి మాధవ్ నేడు రాష్ట్ర పార్టీని నడిపించేంత స్థాయికి ఎదగడం అందరికి ఆదర్శప్రాయమన్నారు.. అధ్యక్ష బాధ్యతలో మాధవ్ గారికి అంతా మంచి జరగాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 76జయంతి కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంటున్నా మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్. వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరంకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ 108 104. మహిళలకు గ్రూపులకు.సున్న వడ్డీ మరియు మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాలు. విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రింబర్స్మెంట్ 16 డ్యాములుఇ లాంటి గొప్ప గొప్ప పథకాలను ప్రజల్లోకి తెచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మరలా కాంగ్రెస్ పార్టీ రావాలి రావాలంటే ప్రజలందరూ సపోర్ట్ చేయాలి అంటూ కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కాంగ్రెస్ పార్టీ విధివిధాలను ముందుకు తీసుకెళ్లడానికి కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని తెలియజేశారు ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ షంషీర్ఎ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ వలి, జిల్లా మహిళా అధ్యక్షురాలు రిహానా భాను జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని తరులుపాడు మండల అధ్యక్షుడు షేక్ హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు సిద్ధిక్ యూసుఫ్ పాల్గొన్నారు

## జాతీయ అవార్డు అందుకోనున్న ధర్మవరం డిజైనర్ నాగరాజు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణములోని డిజైనర్ నాగరాజు జాతీయ అవార్డు అందుకోనున్నారని డిజైనర్ నాగరాజు తెలిపారు.ఈ సందర్భంగా డిజైనర్ నాగరాజు మాట్లాడుతూ, డెవలప్మెంట్ కమిషనర్, హ్యాండ్లూమ్ న్యూఢిల్లీ వారు చేనేత నందు, డిజైన్ డెవలప్మెంట్ నందు,మార్కెట్ నందు జాతీయ అవార్డులను ప్రకటించడం జరిగిందని,ఈ అవార్డులో తనకు జాతీయ అవార్డు లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 19 అవార్డులను ప్రకటించగా,మన ఆంధ్రప్రదేశ్ నకు మూడు అవార్డులు లభించాయి అని తెలిపారు.గతంలో రాష్ట్రస్థాయి అవార్డులను ఎన్నో అందుకొని గవర్నర్ రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్న తాను ఆగస్టు నెల 7వ తేదీ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా అందుకోవడం జరుగుతుందన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొదటిసారి జాతీయ అవార్డు రావడం, అదేవిధంగా డిజైన్ డెవలప్మెంట్ నందు మొదటిసారి ఆంధ్రప్రదేశ్ కు ఈ అవార్డు రావడంతో తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం చేనేత కార్మికులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ చైతన్య స్కూలులో ఘనంగా గ్రీన్ ఇండియా మిషన్ - 2025

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి



పట్టణంలోని పి అండ్ పి కాలనీలో ఉన్న శ్రీ చైతన్య స్కూలులో మంగళవారం గ్రీన్ ఇండియా మిషన్ – 2025 వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు శ్రీ చైతన్య పాఠశాల నుండి ట్రావెలర్ బంగ్లా మీదుగా పర్యావరణ పరిరక్షణ కోరుతూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వృక్షో రక్షిత రక్షితః, వృక్షాలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అని పేర్కొన్నారు. అలాగే అకడమిక్ కో – ఆర్డినేటర్ నాగభూషణం శ్రీ చైతన్య పాఠశాల క్రీడా ప్రాంగణంలో 500కు పైగా మొక్కలను విద్యార్థుల చేత నాటించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ బి.పురుషోత్తం మాట్లాడుతూ మొక్కలను నాటడం వల్ల కాలుష్యాన్ని అరికట్టవచ్చు. అలాగే స్వచ్ఛమైన గాలిని పీల్చుకోవచ్చు అని విద్యార్థులకు తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ ప్రియాంక, ఇన్చార్జి ఖాదిర్ హుస్సేన్, ప్రైమరీ ఇన్చార్జి హేమావతి 1%a%2 ఇన్చార్జి సౌందర్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.శ్రీ చైతన్య పాఠశాల నుండి ట్రావెల్స్ బంగ్లా రోడ్డు మీదగా మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి అంటూ స్లొగన్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## మొక్కలే మానవ మనుగడకు మూలం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

### ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోహణ-2025 కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, రామచంద్రపురం





మానవ మనుగడకు మొక్కలే మూలాధారమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ అన్నారు. మంగళవారం తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం, కుప్పంబాదురు సమీపంలోని ప్రాణ యోగ ఆశ్రమంలో వృక్షారోహణ ు2025 కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీతో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ రోజున ప్రాణాయోగ ఆశ్రమం చూస్తే ఎంతో ఆహ్లాదకరంగా ప్రశాంతమైన వాతావరణం కలిగి ఉందని తెలిపారు. ఇటువంటి ప్రదేశానికి వస్తే రోజువారి దైనందిత జీవితంలో ఉన్నటువంటి ఒత్తిడి నుంచి బయటపడవచ్చు అని తెలిపారు. ఈ ప్రాణయోగ ఆశ్రమాన్ని నూతన టెక్నాలజీతో నిర్మించడం కారణంగా ఇక్కడి వాతావరణం లో కార్బన్ శాతం తగ్గించబడి ఆక్సిజన్ లెవెల్ ఎక్కువగా ఉన్నదని తెలిపారు. అడవులు నాశనమైన ప్రదేశాలలో మళ్లీ చెట్లు నాటి పకృతినీ పునః స్థాపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అడవులలో మొక్కల పెంపకానికి ముందు కొచ్చిన ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీకి అభినందనలు తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పచ్చదనాన్ని పెంపొందించడం కోసం కృషి చేస్తే పర్యావరణ పరిరక్షణ, సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చునన్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో వేప, మర్రి చెట్లు నాటారు. ఆశ్రమం పక్కన ఉన్న ఫారెస్ట్ భూమిలో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం 300 మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడం హర్షణీయమన్నారు. అనంతరం ప్రాణ యోగ ఆశ్రమంలో పరిశుభ్రత పచ్చదనాన్ని భక్తుల వసతి భవనాలు, గోశాలలను పరిశీలించారు. ప్రాణ యోగ ఆశ్రమ నిర్వాహకులు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను దుస్సాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ వృక్షరోహణ కార్యక్రమానికి తిరుపతి ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ, ఐఆర్ఎస్ అధికారిణి పాయల్ గుప్తా, డాక్టర్ సత్యనారాయణరాజు, ఎంపీడీవో ఇందిరమ్మ, డిప్యూటీ తహసిల్దార్ అన్వర్ భాష, ఏపీవో సుజాత, వ్యవసాయ శాఖ అధికారిణి మమత, వీఆర్వో రాజశేఖర్ పాల్గొన్నారు.

## గుత్తిలో ‘అనంత’ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (గుత్తి):



గుంతకల్లు నియోజకవర్గం,గుత్తి పట్టణంలో జరిగిన ఓ అధికారిక కార్యక్రమానికి హాజరైన అనంతపురం టిడిపి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ను మంగళవారం గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.సమితి సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన గుత్తి కోట ప్రాంగణానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీతో పాటు జిల్లా టీడీపీగౌరవ అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ లను కూడా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాబోయే కాలంలో గుత్తి కోట దేశం లోనే ఒక గొప్ప పర్యాటక కేంద్రంగా విరాజిల్లడం ఖాయమన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా ఈ విషయాన్ని తెలియజేశారన్నారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ గుత్తి కోట అభివృద్ధి కొరకు లోక్ సభ లో ప్రస్తావించడం, దాదాపుగా 80 కోట్ల రూపాయలకు ప్రతిపాదన పంపినందుకు అభినందనలు తెలిపారు.జిల్లా లోనే అతి పురాతన గిరి దుర్గం దేశంలోనే పెద్ద కోట ఉండడంతో గుత్తి కోటను పర్యాటక ప్రాంతంగా గుర్తించాలని కూటమి ప్రభుత్వం చొరవ చూపుతుండటాన్ని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో గుత్తి మునిసిపల్ కమీషనర్ జబ్బార్ మియా, సమితి గౌరవ సలహాదారులు సూర్య నారాయణ రెడ్డి, సమితి లీగల్ అడ్వైజర్ పద్మావతి రెడ్డి, గుత్తి కోట గైడ్ రమేష్, ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, గౌరవ సలహా సభ్యులు గుత్తి కోట బాబాఫరుద్దీన్, సమితి సలహాదారులు కొలిమి నిజాం, దస్తగిరి, సంరక్షణ యువజన సమితి కన్వీనర్ హెచ్.ఎం. జిలాన్, మైను, కళాకారుడు విజయకుమార్, సోషల్ మీడియా కన్వీనర్ శివ, జిల్లా, మండల నాయకులు పురావస్తు శాఖ సిబ్బంది, చంటి, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆశయ సాధనే అందరి లక్ష్యం

- -రైతులకు విత్తనాలు, ఆటో కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేసిన నవీన్
- -వ్యవసాయ పనిముట్లు, నీటి క్యాన్లు అందజేసిన కొండూరు
- -దీపికా వేణు రెడ్డి అన్నదానం
- -హిందూపురంలో వేరువేరుగా వైయస్సార్ జయంతి వేడుకలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





హిందూపురం పట్టణంలో అందరూ ఊహించినట్లుగానే మూడు గ్రూపులుగా ఉన్న నేతలు ఎవరికివారుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. మాజీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ టీచర్స్ కాలనీలో ఉన్న తన పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున వేడుకలను నిర్వహించారు. దాదాపు 2 వేల మంది రైతులకు మొక్కజొన్న విత్తనాలను అందజేయడంతో పాటు ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ లను పంపిణీ చేశారు. అదే విధంగా నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు. అదే విధంగా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పరిగి బస్టాండ్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేకు కట్ చేసి పంచిపెట్టారు. అదేవిధంగా పేదలకు అన్నదానం చేశారు. ఇకపోతే మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఏఆర్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న మైదానంలో రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తల సమక్షంలో వేణుగోపాల్ రెడ్డి కేక్ కట్ చేసి పంచి పెట్టారు. దీనికి తోడు ఎంపిక చేసిన రైతులను సన్మానించి వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు పంపిణీ చేశారు. అదే విధంగా మహిళలకు నీటి క్యాన్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నేతలు మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన కృషిని కొనియాడారు. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి 108 అంబులెన్స్ లను అమలు చేసి ఎంతోమంది ప్రాణాలను కాపాడాలని పేర్కొన్నారు. వైయస్సార్ ఆశయ సాధన కోసం అందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పండ్ల మొక్కలు నాటండి పేదరికాన్ని పారద్రోలండీ

### పండ్ల మొక్కల పెంపకం లో అవినీతిని ప్రోత్సహిస్తే శిక్ష తప్పదు

### నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ప్రతి ఒక్క రైతు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టి ప్రతి రైతు పేదరికం నుంచి బయటికి రావాలని ధర్మవరం నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ధర్మవరం టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనలతో చింతలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి డీడిఓ జనార్దన్ ఎంపీడీవో సాయి మనోహర్ ఎపిఓ సుధాకర్ టీఎ జనార్ధన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేష్ చౌదరి మాట్లాడుతూ,గత వైకాపా ప్రభుత్వంలో ఉపాధి హామీ ద్వారా పండ్ల మొక్కల పెంపకంలో అవినీతిని ప్రోత్సహించారని తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తామని అన్నారు.ప్రతి రైతు కచ్చితంగా పండ్ల మొక్కల పెంపకాన్ని చేపట్టి హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా ఐదు ఎకరాలు లోపు ఉన్న ప్రతి రైతుకు మామిడి నేరేడు దానిమ్మ చీని అల్లు నేరేడు తదితర పంటలకు అవకాశం ఉందని కోరారు.

## ప్రజలకిచ్చిన ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు

### టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఇళ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన స్థలాలతో కొందరు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరంలోని పలు కాలనీల్లో పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని 21, 22వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఎల్పీ సర్కిల్ లోని అన్న క్యాంటీన్ వద్ద నుంచి సిద్దయ్యగుట్ట, సాయి నగర్ లలో ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. చాలా చోట్ల ప్రజలు ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు.అదే సమయంలో కొన్ని సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీలు, రోడ్లు, ఇళ్ల స్థలాల గురించి ఆయనకు విజ్ఞప్తులు చేశారు. స్థానికంగా ఉన్న సచివాలయం సిబ్బందిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేసే విధంగా శ్రీరామ్ చొరవ చూపారు. కొన్ని సమస్యలకు ఎక్కడికక్కడే పరిష్కారం చూపారు మరికొన్నింటిని నిర్దేశిత సమయంలోపు పరిష్కరించే విధంగా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాల్లో చాలామంది అనర్హులకు దక్కాయని కొందరు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో పేదల ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనిపై శ్రీరామ్ మాట్లాడుతూ, పేదలకు ఇచ్చిన స్థలాలతో ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వంలో చాలామంది అనర్హులు ఇళ్ల పట్టాలు తీసుకున్నారని. అలాగే పేదలకు ఎక్కడ స్థలం ఇచ్చారో చెప్పకపోవడం వల్ల వారు ఇళ్లు నిర్మించుకోలేకపోయారన్నారు. ప్రస్తుతం ఆ స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు.దీనిని వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించే ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.తాము ఏడాది పాలన గురించి ప్రజలకు వివరించడమే కాకుండా వారిని నేరుగా కలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా వచ్చిందని అన్నారు.ప్రజలు చెప్పిన సమస్యలు కూడా పరిష్కరించేలా చూస్తున్నామని శ్రీరామ్ స్పష్టం చేశారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677